మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
28-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 208
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : ద్వాదశి సా.06.23 వరకు, నక్షత్రం: ఉత్తరషాడ, తె:05.15 వరకు, వర్జ్యం: ఉ.06.14-07.38 వరకు, దుర్ముహూర్తం: మ.12.42-01.31 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.11 వరకు

నేటి పేదలే.. రేపటి ఆర్థికవృద్ధికి చోదకులు

వినియోగదారుల సంరక్షణకు పెద్ద పీట వేయాలి

క్రిప్టో కరెన్సీలపై ఏకీకృత వైఖరి అవసరం..

అభివృద్ధిలో అందరినీ సమభాగస్వాములు చేయడం మన ముందున్న మార్గమం

ఈ సారి భారత్‌లో పండగల సీజన్ ఆగస్టు 23న ప్రారంభమైంది

దేశంలో హరిత ఇంధనంపై దృష్టి సారించాం

బిజినెస్ 20 సదస్సులో ప్రధాని మోడీ

వివరాలు.. 11లో

ఎవరితోనూ పొత్తులు ఉండవు!

అధికారం మాదే
తెలంగాణలో తదుపరి సీఎం బీజేపీ నుంచే..

కేసీఆర్ సర్కార్‌కు నూకలు చెల్లాయ్..

తెలంగాణలో కమలం వికసిస్తుంది

కేసీఆర్, ఓవైసితో కలిసే ప్రసక్తే లేదు

రైతు, దళిత, మహిళా వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సాగనంపాలి

'రైతు గోస.. బీజేపీ భరోసా' బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

రాష్ట్రంలో ఎవరితోనూ పొత్తులు ఉండబోవని ఈ సందర్భంగా అమిత్ షా మరోసారి స్పష్టం చేసినట్లు తెలిసింది. తమిళనాడులో డీఎంకే, కేరళలో కమ్యూనిస్టులతో దూరం ఉన్నట్లే.. తెలంగాణలో బీఆర్ఎస్‌తో బీజేపీకు ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేసినట్లు సమాచారం. రాష్ట్ర బీజేపీ నేతలకు పార్టీ కేంద్ర నాయకత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల కార్యాచరణపై ముఖ్య నాయకుల అభిప్రాయాలను అమిత్ షా తీసుకున్నట్లు సమాచారం

వివరాలు.. 2లో

ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి

కేరళలోని పార్లమికవు-భద్రకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు

'శివ్ శక్తి' పేరుపై రాద్ధాంతం ఎందుకు?

అంగారక, శుక్ర గ్రహాలపైకి వెళ్లే సత్తా మనకుంది

దేశ అంతరిక్ష రంగ అభివృద్ధే మా లక్ష్యం

నా జీవిత గమనంలో సైన్స్, ఆధ్యాత్మికత రెండూ భాగమే

సైన్స్ బాహ్య సంతృప్తినిస్తే ఆధ్యాత్మికత ఆత్మీయ సంతృప్తినిస్తుంది

ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

తిరువనంతపురం/బెంగళూరు, ఆగస్టు 27 : భారత్‌కు చంద్రుడితోపాటు అంగారక, శుక్ర గ్రహాల పైకి వెళ్లే సత్తా ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. అయితే ఈ పరిశోధనల కోసం మరిన్ని పెట్టుబడులు అవసరమని తెలిపారు. చంద్రయాన్ 3 విజయం తర్వాత ఇస్రో ప్రణాళికల గురించి మాట్లాడుతూ ఆయన

..మిగతా 11లో

1700 గుహలు వెలుగులోకి..
మేఘాలయలో గుహలను కనుగొన్న వ్యక్తికి ప్రధాని ప్రశంసలు

వివరాలు.. 11లో

వివరాలు.. 11లో

దూకుడు పెంచాలి

ఎన్నికల సన్నద్ధతపై కీలక సందేశం

తెలంగాణ బీజేపీ నేతలకు అమిత్ షా దిశానిర్దేశం

ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించేలా ఎన్నికలకు సమాయత్తం కావాల

వివరాలు.. 2లో

రైతుల పక్షాన బీజేపీ నిలుస్తుంది

కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి వచ్చింది

రైతుల ఆత్మహత్యల్లో 75శాతం మంది కౌలురైతులే

ఖర్గే.. మీ మధ్య దోస్తీ లేకపోతే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ముంబై ఇండియాపై అందరి దృష్టి

ఇండియా కూటమి ఎట్టకేలకు రెండు రోజుల సమావేశం ఖరారు

వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సీట్ల సర్దుబాట్ల విషయాలపై చర్చ

ముంబై భేటీలో ప్రధానాంశాలు అవుతాయని అజెండాతో స్పష్టం

11



కృత్రిమ మేధస్సుతో జగడాలు తీర్చలేరు

ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

11

మంచిమాట

ఒక్కసారి బట్టలు మాసిపోతే మనిషి ఎక్కడైనా కూర్చోవడానికి సిద్ధపడతాడు. అలాగే నడత చెడిందంటే ఎలాంటి పనులు చేయడానికైనా మనిషి సందేహించడు.

శుభోదయం

అవినీతి బీఆర్ఎస్ పాలనను అంతమొందించాలి

బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

మండలకేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాసీ యోజన ముగింపు కార్యక్రమం

మానకొండూర్, ఆగస్టు 27 (మనం న్యూస్) : రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తోన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో అంతమొందించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన, సుపరిపాలన కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాసీ యోజన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించిన సంజయ్, అలుగునూర్ చౌరస్తా వరకు జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం 'ప్రధానమంత్రి మన్ కీ బాత్' కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన పోవాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు ఒరిగిందే మీ లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని, దళితులను రాష్ట్రపతి చేసిన ఘనత

..మిగతా 2లో

ఆ రెండు పార్టీల వల్లే దేశం, రాష్ట్రం సర్వనాశనం

కాంగ్రెస్‌ని ఖతం చేయండి బీజేపీని బొంద పెట్టండి

కేసీఆర్ వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలం

ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి

టిఎస్‌కె తండాలో లంబాడా మహిళల కోరిక మేరకు బోనమెత్తి, నత్యాలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి, ఆగస్టు 27, (మనం న్యూస్): కాంగ్రెస్‌కి ఖతం చేయండి, బిజెపిని బొంద పెట్టండి ఆ రెండు పార్టీల వల్లే దేశం, రాష్ట్రం సర్వనాశనం అయింది ఇవ్వాళ్టి ఈ కష్టాలకు కారణమే ఆ రెండు పార్టీలు కేసీఆర్ వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలం అయింది ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు. అనేక సంక్షేమ, అభివద్ధి పథకాల అమలుతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి భూములకు విలువలు వచ్చాయి రైతులు బాగుపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది ఆ రెండు పార్టీల వారు గ్రామాలకు వస్తే తరిమి కొట్టండి మళ్ళీ మన దగ్గరకు రాకుండా చేయండి మీకు మంచి చేస్తున్న సీఎం కెసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని, నన్ను మీ కడుపులో పెట్టుకుని కాపాడుకోండి అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి

..మిగతా 2లో

అభివృద్ధి.. సేవ.. అన్నింటా ముందంజ

మత సామరస్యానికి ప్రతీకగా తెలంగాణ

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

వివరాలు.. 2లో

ఫుడ్ ప్రాసెసింగ్‌తోనే పురోగతి

రైతుల ఆర్థిక ప్రగతికి అత్యంత అవసరం..

తెలంగాణలో ఫుడ్ స్టాప్ ఇన్నోవేషన్ సిస్టం ఏర్పాటు చేస్తాం

వరల్ బిజినెస్ చికాగో సదస్సులో మంత్రి కేటీఆర్

కొనసాగుతున్న పెట్టుబడుల వేట

గ్లోబల్ కంపెనీ ఓ9 సొల్యూషన్స్‌కు స్వాగతం

వివరాలు.. 2లో

సీపీఐ నేతలతో రాక్రే భేటీ

పొత్తుకు సానుకూల వాతావరణం ఏర్పాటు

మరోవైపు బీఆర్ఎస్ నేతల్లో పునరాలోచన

ఇప్పటికిప్పుడు ఎమ్మెల్సీ స్థానాలు ఇస్తామని సంకేతాలు

ఈ ప్రతిపాదనను వ్యతిరేకించిన వామపక్షాలు?

ఆ మూడు స్థానాలు ఇస్తే కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధమే: కూనంనేని

హైదరాబాద్, ఆగస్టు 27 (మనం న్యూస్): తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పొత్తుల కోసం పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో ఉభయ

..మిగతా 2లో

ఎవరితోనూ పొత్తులు ఉండవు!

ఖమ్మం, ఆగష్టు 27(మనం బ్యూరో): కేసీఆర్ సర్కారు తిరోగమనం ప్రారంభమైందని.. త్వరలో తెలంగాణలో కమలం వికసిస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అంటూ చెప్పుకొస్తున్న భారతీయ జనతా పార్టీ అందుకు అనుగుణంగా సత్తా చాటేలా ఖమ్మం గడ్డ నుంచి శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించింది. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన 'రైతు గోస- బీజేపీ భరోసా' భారీ బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీజేపీ ఫ్లెక్సీలు, హోర్డింగులు, కటౌట్లతో ఖమ్మం నగరం కాషాయమయంగా మారింది. ఖమ్మం సభలో అమిత్ షా మాట్లాడుతూ.. 'కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి. కాంగ్రెస్ సోనియా కుటుంబం కోసం, బీఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం కోసం చేస్తున్నాయి. భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచింది. శ్రీరామనవమికి పాలకులు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కేసీఆర్ విస్మరించారు. కేసీఆర్ కారు భద్రాచలం వెళ్తుంది కానీ ఆలయం వరకు వెళ్లదు. కేసీఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం నేత ఒవైసీ చేతుల్లో ఉంది. కేసీఆర్ గారూ.. గుర్తు పెట్టుకోండి. ఇక మీ కారు భద్రాచలం వెళ్లాల్సిన అవసరం లేదు. త్వరలోనే బీజేపీ సీఎం భద్రాచలం వెళ్లి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఎంఐఎం చేతిలో స్టీరింగ్ ఉన్న కారు మనకు కావాలా? తెలంగాణ విమోచనకు పోరాడినా స్వాతంత్ర్య యోధులకు నివాళులర్పిస్తున్నా. హైదరాబాద్ విముక్తికి 75 ఏళ్లు నిండాయి. తెలంగాణ అమరవీరుల కలలను కేసీఆర్ కల్లలు చేశారు. కేసీఆర్, బీజేపీ ఏకమవుతాయని ఖర్గే అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ పక్కన ఒవైసీ ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసిందే. కేసీఆర్, ఒవైసీతో బీజేపీ కలిసే ప్రసక్తే లేదు. బీజేపీ.. ఒవైసీతో పాటు వెళ్తుందా? మీరే చెప్పండి. రైతు, దళిత, మహిళా వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సాగనంపాలి'' అని అమిత్ షా అన్నారు.

హోం మంత్రికి ఘనస్వాగతం

ఖమ్మం సభకు చేరుకున్న హోంమంత్రి అమిత్‌షాకు బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బాణం ఎక్కుపెట్టి సభికులాను అమిత్‌షా ఉత్సాహ పరిచారు. ఈ సభతో బిజెపి ఎన్నికల శంఖం పూరించినట్లుగా కనిపిస్తోంది. ఈ సభలో ఎంఎల్ఏ ఈటెల రాజేందర్, జాతీయ నాయకులు లక్ష్మణ్, మాజీ ఎంఎల్సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సన్నద్ధతపై లోతుగా సమీక్ష

రాబోయే 3, 4 నెలల్లో జరగనున్న అసెంబ్లీ, వచ్చే ఏడాది మొదట్లో జరగనున్న లోక్సభ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర పార్టీ సన్నద్ధతపై అమిత్షా సమీక్ష నిర్వహించినట్టు తెలిసింది. పార్టీపరంగా పట్టున్న, కచ్చితంగా గెలిచే అవకాశాలున్న ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలెన్ని? వీటితో పాటు బీజేపీ బలా లు కేంద్రీకరించి విజయం కోసం కృషిచేస్తున్న నియోజకవర్గాలు, పార్టీ రెండోస్థానంలో నిలిచే అవకాశాలున్న సీట్లు ఏవేవి అన్న దానిపై ఆరా తీసినట్టు సమాచారం. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి ప్రకాశ్ జవదేకర్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శులు బండి సంజయ్, తరుణ్ఛుగ్, సునీల్ బన్సల్, ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే ఎం.రఘునందన్రావు, పార్టీ నేతలు నల్లు ఇంద్రసేనారెడ్డి, కోమటిరెడ్డి రాజ్గోపాల్రెడ్డి, గరికపాటి మోహన్రావు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో సమీక్ష సమావేశాలు

బీజేపీ ఈ నెల 29, 30 తేదీల్లో ఉమ్మడి జిల్లాల వారీగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించనుంది. ఎమ్మెల్యేల ప్రవాస యోజన, అసెంబ్లీ స్థానాల వారీగా బూత్ కమిటీలు, సెప్టెంబర్ 7న చలో హైదరాబాద్, నా మట్టి నా దేశం, బస్సు యాత్ర, ఓటర్ వెరిఫికేషన్, సెప్టెంబర్ 17 తదితర అంశాలపై చర్చించనుంది. పార్టీ ముఖ్య నేతలు సునీల్ బన్సల్ (మెదక్, ఖమ్మం), అరవింద్ మీనన్ (అదిలాబాద్, నిజామాబాద్), తరుణ్ ఛుగ్ (కరీంనగర్, నల్లగొండ), ప్రకాష్ జవదేకర్ (మహబూబ్నగర్, వరంగల్), బండి సంజయ్ (ఆదిలాబాద్), డీకే అరుణ (నిజామాబాద్) హాజరుకానున్నారు.

దూకుడు పెంచాలి

బీఆర్ఎస్ సర్కారును ఓడించడమే లక్ష్యంగా అంతా కలిసికట్టుగా పని చేయాలని రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిశానిర్దేశం చేశారు. ఖమ్మంలో 'రైతు గోస - బీజేపీ భరోసా' బహిరంగ సభ తర్వాత.. సభా వేదిక వద్ద రాష్ట్ర పార్టీ కోర్ కమిటీ సభ్యులతో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్చార్జి తరుణ్ చుగ్, ఎన్నికల ఇంఛార్జి ప్రకాశ్ జావడేకర్తోపాటు దాదాపు 20 మంది ముఖ్యనేతలు పాల్గొన్నారు. అరగంటపాటు కోర్ కమిటీ సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికల సన్నద్ధతపై ముఖ్య నేతలకు అమిత్ షా కీలక సందేశం ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరింత దూకుడుగా ఎన్నికల కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించేలా ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే అన్న నినాదం ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని నేతలకు గుర్తుచేశారు.

రైతుల పక్షాన బీజేపీ నిలుస్తుంది

ఖమ్మం, ఆగష్టు 27(మనం బ్యూరో): కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితి ఏర్పడిందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వరి వేయవద్దని కేసీఆర్ ప్రభుత్వమే చెబుతోందన్నారు. రైతులకు వ్యవసాయ సబ్సిడీలు, వ్యవసాయ రుణాలు పావలా వడ్డీకి ఇవ్వట్లేదన్నారు. ఎన్నికలకు ముందు తూతూ మంత్రంగా రైతు రుణాలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. కల్తీ సీడ్ బౌల్‌గా తెలంగాణ మారే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ సర్కారు పంటల బీమా పథకం అమలు చేయట్లేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో 75శాతం మంది కౌలురైతులే ఉన్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీకు అధికారమిస్తే రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం గడ్డ నుంచి రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రజాకార్ల సమయంలో హిందువులను ఎలా ఊచకోత కోశారో మనకు తెలుసన్న కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు ఓటేసినట్టేనని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ దేనికి ఓటేసినా మజ్లిస్‌కు ఓటేసినట్టేనని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పచ్చి అబద్ధాలు మాట్లాడారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్కు బీజేపీతో అంతర్గత స్నేహం కుదిరిందని, అందుకే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మానేశారన్న ఖర్గే వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే. ఈ రెండు పార్టీల మధ్య మతతత్వ మజ్లిస్ దోస్తీ కుదుర్చుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు మధ్య దోస్తీ లేదనే విషయాన్ని నిరూపించాలనుకుంటే తాను వేసే ఈ ప్రశ్నలకు ఖర్గే సమాధానం చెప్పి.. బీజేపీకు క్షమాపణలు చెప్పాలి'' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

కిషన్‌రెడ్డి సంధించిన ప్రశ్నలివీ..

పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి భూమి లేదని బుకాయిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్‌కు మాత్రం హైదరాబాద్ నడిబొడ్డున 10 ఎకరాల విలువైన భూమిని కట్టబెట్టింది వాస్తవం కాదా?

తెలంగాణలో హస్తం గుర్తు మీద గెలిచిన చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద మీ ఎమ్మెల్యేల మీద మీరు చర్యలు తీసుకోకపోవడం మీ రెండు పార్టీల మధ్య ఉన్న సత్సంబంధాలకు నిదర్శనం కాదా?

రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు తెలపడంతోపాటుగా ఆ ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్రంలో కేసీఆర్ ముందుండి నడపడం మీ మధ్య ఉన్న దోస్తీకి ఉదాహరణ కాదా?

శాసనమండలిలో కాంగ్రెస్ను పూర్తిగా బీఆర్ఎస్‌లో విలీనం చేసినపుడు స్పందించకపోవడం మీ మధ్య దోస్తీకి పరాకాష్ఠ కాదా?

ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తున్నది నిజం కాదా? బీఆర్ఎస్ మద్దతులేకుండా యూసీసీని వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ చెప్పగలదా?

లోక్‌సభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కలిసి అనుకూలంగా ఓటు వేసిన విషయం వాస్తవం కాదా?

కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేసీఆర్ కేంద్ర మంత్రిగా పని చేశారు. అప్పటినుంచే మీ స్నేహం కొనసాగుతున్నది నిజం కాదా?

బీజేపీను ఓడించేందుకు కాంగ్రెస్ నేతలు ఎంతకైనా తెగిస్తారని కిషన్ విమర్శించారు. అవసరమైతే తమ ఓటును పూర్తిగా బీఆర్ఎస్‌కు బదిలీ చేయడం ద్వారా తెలంగాణలో బీజేపీ ప్రభంజనాన్ని అడ్డుకోవాలనేది కాంగ్రెస్ ఆలోచన అని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

ఎన్నికలొస్తేనే కేసీఆర్‌కు హామీలు గుర్తొస్తాయి : బండి

ఎన్నికల సమయంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హామీలు గుర్తుకొస్తాయని, మోసాలు చేయడంలో ఆయన పీహెచ్డీ పూర్తయిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన 'రైతుగోస- బీజేపీ భరోసా'సభలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, ఉద్యమాల గడ్డ మాత్రమే కాక కేసీఆర్ దొంగ దీక్షను బయటపెట్టిన జిల్లా అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దొంగ పాస్పోర్టులు చేసిన దుబాయ్ శేఖర్ అని, ఆయన కొడుకు పేరు అజర్రావు అయితే టికెట్ కోసం ఎన్టీఆర్ మెప్పు పొందడానికి తారక రామారావు అనే పేరు పెట్టాడని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందంతో ముందుకొస్తున్నాయన్నారు. అప్పుల రాష్ట్రం ధనిక రాష్ట్రం కావాలన్నా, ప్రజల బాధలు పోవాలన్నా డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని చెప్పారు. కాగా ఖమ్మం వెళుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో సంజయ్ కొద్దిసేపు ఆగారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్టీ నాయకుడు అలిసేరి రవిబాబును పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ కంటే కేసీఆరే డేంజర్ అని వ్యాఖ్యానించారు. హామీలను విస్మరిస్తూ ప్రజలను నట్టేట ముంచిన బీఆర్ఎస్కు ఓటేయవద్దని, సామాన్యుల కోసం కొట్లాడుతున్న బీజేపీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ చేతల ప్రభుత్వం కాదు: ఈటల

బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతోనే సరిపెడుతుంది తప్ప చేతల ప్రభుత్వం కాదని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎన్నికలు వస్తుండడంతో రైతులను మోసం చేసేందుకు కేసీఆర్ కొత్త మాటలు చెబుతున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తరుగు లేకుండా ధాన్యం కొంటామని, రైతుల హక్కుగా అందాల్సిన అన్ని సబ్సిడీలు అందిస్తామని హామీ ఇచ్చారు.

అవినీతి బీఆర్ఎస్ పాలనను అంతమొందించాలి

(మొదటిపేజీ తరువాయి)

బీజెపిదేనన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో నిరంకుశ పాలన సాగిస్తోన్న కెసిఆర్ కుటుంబ పాలన అంతమొంది, సుపరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అస్సాం రాష్ట్ర ఎమ్మెల్యే దిగంత కలిత బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పుల్లేల పవన్ కుమార్, దరువు ఎల్లన్న, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మానకొండూరు నియోజకవర్గ నాయకులు గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఏనుగుల అనిల్, నాగసముద్రాల సంతోష్, బల్ల అంజి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీల వల్లే దేశం, రాష్ట్రం సర్వనాశనం

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి వున్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతోంది. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా ? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బిఆర్ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలి అని మంత్రి ప్రజలకు హితవు పలికారు. పాలకుర్తి నియోజకవర్గంలో తండా బాట కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి, శనివారం పాలకుర్తి మండలంలోని హట్యాతండా, భిక్యా నాయక్ పెద్ద తండా, టిఎస్‌కె తండా, పెద్ద తండా (కొండాపురం) ల్లో విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో మంత్రి ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున చేపట్టిన నూతన పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అలాగే పలు సిసి రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా తండాల సర్పంచ్ ల అధ్యక్షతన, తండాల వార్డు సభ్యులు, నాయకులు, ప్రజల సమక్షంలో జరిగిన సభలలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, గ్రామాలకు దీటుగా తండాలను తాను అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక, ఒక్కో తండాకు కోట్లాది రూపాయలతో అన్ని విధాలుగా అభివద్ధి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా తండాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బతుకమ్మలు, కోలాట నత్యాలు, డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ, తిలకం దిద్దుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా లంబాడా మహిళల కోరిక మేరకు బోనమెత్తి, వారితో కలిసి వారి సంప్రదాయ లంబాడా నత్యాన్ని చేశారు. ఈ అభివద్ధి కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి, ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి.. సేవ.. అన్నింటా ముందంజ

సిద్దిపేట రూరల్, ఆగస్టు 27, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలపడమే కాకుండా అవసరమైన వారికి ఆపదలో ఆదుకుంటూ సేవ చేసే గొప్ప మనసుతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలు, అన్ని మతాల వారిని సమానంగా చూస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ దోహదపడుతుందన్నారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో సామాజిక సేవకులు అతిక్ అహ్మద్, సజ్జు బాయ్‌తోపాటు సుమారు వంద మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, మంత్రి హరీష్‌రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈస ందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని, అదేవిధంగా ప్రజా సేవ చేయాలనే సత్సంకల్పం ఉన్న నాయకులు పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఐదు ప్రాంతాల్లో తన సొంత ఖర్చులతో ఉచిత భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఇలా పార్టీ పరంగా, సామాజిక సేవా దృక్పథంతో బిఆర్ఎస్ పార్టీ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. గూడు లేని నిరుపేదల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేటలో 2600 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిందని, అందులో పేద ముస్లిం కుటుంబాలకు 650 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి

నుండి తొమ్మిదేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. హిందువులకు బతుకమ్మ చీరల పంపిణీ మాదిరిగా మైనార్టీలకు రంజాన్ తోఫా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు పెళ్లి చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద ముస్లిం తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేందుకు షాదీ ముబారక్ పథకాన్ని సైతం అందిస్తుందన్నారు. ఒక్క రూపాయి లోన్ కట్టకుండా లక్ష రూపాయల మైనార్టీ బంధు అందించడం జరుగుతుందని, ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం సిద్దిపేటలోనే హజ్ హౌజ్‌ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమంలో భాగంగా తంజీమ్‌లకు సహాయార్థం రూ.20 లక్షలు అందించడం జరిగిందని, సీఎం కేసీఆర్ మైనార్టీలను కడుపులో పెట్టుకొని కాపాడుతున్నారన్నారు.

సీపీఐ నేతలతో ఠాక్రే భేటీ

(మొదటిపేజీ తరువాయి)

కమ్యూనిస్టు పార్టీలతో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి ఠాక్రే సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో చర్చలు జరపగా.. తాము పోటీ చేసే స్థానాలను ఆయన కాంగ్రెస్ దృష్టికి తీసుకెళ్లారు. బెల్లంపల్లి, హుస్నాబాద్, కొత్తగూడెం, మునుగోడు స్థానాలను ఆయన కోరారు. ఇందులో మూడు స్థానాలను కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీతో పొత్తుకు సిద్ధమని సాంబశివరావు చెప్పినట్టు సమాచారం.

పొత్తులు, సీట్ల సర్దుబాటుపై సీపీఎం చర్చలు

మరోవైపు, సీపీఎం కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం ఆదివారం సమావేశమైంది. రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సాయంత్రం వరకు ఈ కార్యవర్గ సమావేశం కొనసాగింది. బీఆర్ఎస్‌తో పొత్తు తెగదెంపుల నేపథ్యంలో.. సీపీఐతో కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని ఇప్పటికే సీపీఎం నిర్ణయించింది. పొత్తులు, సీట్ల సర్దుబాటు సహా వివిధ అంశాలపై కార్యవర్గ సమావేశంలో నేతలు చర్చించారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌తోనే పురోగతి

హైదరాబాద్, ఆగస్టు 27, (మనం న్యూస్): అత్యంత కీలకమైన ఆహార సంబంధిత రంగంలో చికాగో ఫుడ్ స్టాప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం వంటి వ్యవస్థను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ప రిశ్రమల మంత్రి కేటీఆర్ తెలిపారు.చికాగో ఫుడ్ స్టాప్ వంటిదే ఫుడ్ ప్రాసెసింగ్ పురోగతికి, తెలంగాణ ఆహార ఉత్పత్తులలో ఇన్నోవేషన్, ఆహార అలవాట్ల చరిత్రను భద్రపరచడం వంటి అంశాల కోసం తెలంగాణ ఫుడ్ స్టాప్ ఏర్పాటుకు కృషి చేస్తామని కెటిఆర్ అన్నారు. వరల్ బిజినెస్ చికాగో సంస్థ ఏర్పాటు సమావేశంలో మంత్రి కె టిఆర్ ప్రసంగించారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో పాటు వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను మంత్రి కెటిఆర్ వివరించారు.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఇన్నోవేషన్ ప్రాధాన్యత ఎంతగానో ఉన్నదని, ఇది కేవలం ఫుడ్ ఇండస్ట్రీకి మాత్రమే కాకుండా వ్యవసాయ రం గం పైన ఆధారపడిన రైతులు, వ్యవసాయ సంబంధిత పరిశ్రమల్లోని భాగస్వాముల అభివృద్ధికి సైతం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం కేవలం వ్యవసాయ రంగానికి మాత్రమే మద్దతు ఇచ్చి ఊరుకోకుండా దాని అనుబంధ రంగమైన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని కెటిఆర్ వివరించారు. అందులో భాగంగానే తెలంగాణ రా ష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. కోకాకోలా, పెప్సీకో, ఐటిసి వంటి దిగ్గజ సంస్థ లు తెలంగాణ రాష్ట్రంలో పెట్టిన పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధి కోసం పదివేల ఎకరాల వరకు కేటాయించి ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేస్తున్నదని ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.

బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపియే

- కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి
- బిజేపి అస్సాం ఎమ్మెల్యే అమియా కేఆర్ భుయాన్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 27, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి నెలకొందని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపి ఉంటుందని బీజేపి అస్సాం ఎమ్మెల్యే అమియా కేఆర్ భుయాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవి గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్‌లో భాగంగా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బీజేపి అధికారంలోకి రావాలని, బీజేపితోనే అనిన వర్గాలకు సమన్యాయం లభిస్తుందన్నారు. ఈనెల 20 నుండి 27వ తేదీ వరకు సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ అభివృద్ధి కనిపించలేదన్నారు. ప్రజలు కేసీఆర్ పాలనతో విసుగుచెంది ఉన్నారని, మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బీజేపితోనే సాధ్యమన్నారు. కేసీఆర్ కుటుంబం లక్షల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి విలాసవంతమైన రాజభోగాలను అనుభవిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిసిలను, రైతులను, మహిళలను మభ్యపెట్ట ఓట్లు రాబట్టాలని చూస్తున్నారని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు వంగ రామచంద్రారెడ్డి, ఉపేందర్‌రావు, ఉడుత మల్లేశం యాదవ్, గోనె మార్కండేయులు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో బీజేపి భారీ బైక్ ర్యాలీ

జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వడ్డేపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి వేములవాడ కమాన్, పాత బస్టాండ్, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీలో బీజేపి శ్రేణులు పాల్గొని బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్, నరేష్, వెంకటేశం, కుమార స్వామి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసాయంటే అన్ని 'బంద్'

- 10 ఏండ్లు అవుతున్నా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అవ్వలేదు
- లిక్కర్ కేసులో కవిత జైలుకే
- వచ్చేది బీజేపీ ప్రభుత్వమే
- మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది

హుస్నాబాద్, ఆగస్టు 27, (మనం న్యూస్): ఎలక్షన్‌లు దగ్గర పడుతున్న కొద్దీ దళితబంధు, బీసీ బంధు, రైతు బంధు పథకాలు తీసుకొచ్చి ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని, ఎలక్షన్‌లు ముగిసాయంటే అన్ని పథకాలు బంద్ పెడుతాడంటూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శశాంక్ త్రివేది మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డు వస్తాడో చూస్తా అన్న అతను 10 ఏండ్లు అవుతున్నా ఇప్పటి వరకు కూడా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం ఎమ్మెల్యే నిర్లక్ష్యమేనని ఆయన ఆరోపించారు. దేశంలో అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దళితులకు దళితబంధు, బీసీలకు బీసీ బంధు, గిరిజనులకు గిరిజన బంధు అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి, ఎలక్షన్‌లు ముగియగానే అన్ని పథకాలు బంద్ చేస్తాడంటూ ఆయన తెలిపారు.కవిత లిక్కర్ స్కామ్‌లో ఉంది కాబట్టే ఈడి ఆమెను ప్రశ్నించిందన్నారు. దోషి అని రుజువు అయ్యిందంటే కవిత జైలుకు పోవడం ఖాయమన్నారు. దేశంలో ఏ ఒక్క వ్యక్తి అవినీతికి పాల్పడిన ఎవరిని కూడా మోదీ సర్కార్ విడిచి పెట్టదన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బీజేపీ సర్కార్ వస్తుంద న్నారు. పెట్రోల్, డిజీల్, ధరలు పెరగడం వాస్తవమేనని, రాష్ట్ర ప్రభుత్వం పన్నులు తగ్గించకపోవడంతోనే ధరలు తగ్గించడం సాధ్యం అవ్వడం లేద న్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులు పన్నులు తగ్గించకుండా వచ్చే ఆదాయంతో తమ జేబులు నింపుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టి అక్రమ సంపాదన సంపాదించుకొని అక్కడికి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల్లో సగం మందికి బీఫామ్ ఇవ్వరన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి కమలం పువ్వు మాత్రమేనని ఆయన స్పష్టం చేసారు. ప్రజలు కమలం వైపు చూస్తున్నారని, తెలంగాణలో మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆనంతరం హుస్నాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో కలిసి సాలుదొర..సెలవు దొర అని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్ రెడ్డి, కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, ఖమ్మం వెంకటేశం, దుద్దెడ లక్ష్మీనారాయణ, చిరంజీవి, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, కౌన్సిలర్‌లు కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణుయాదవ్, బీజేవైయమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, నాయకులు తోట సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, గాదాసు రాంప్రసాద్, బోగ మహేష్కర్, తగరం లక్ష్మణ్, తదితరులున్నారు.

ఇచ్చిన మాటను మరిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- రెడ్డి కార్పోరేషన్‌కు కట్టుబడి ఉండాలి
- పేద రెడ్డిల కోసం పాటుపడే పార్టీకే రెడ్డిల మద్దతు
- రాష్ట్ర రెడ్డి జేఏసి అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి

దుబ్బాక టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద రెడ్డిల సంక్షేమం కోసం కృషి చేస్తానని మాట ఇచ్చి విస్మరించిందని, సార్వత్రిక ఎన్నికల్లోపు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని రాష్ట్ర రెడ్డి జేఏసి అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక మండల రెడ్డి జేఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ చేసి ఐదు వేల కోట్ల నిధులతో ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిందని, కానీ ఇంత వరకు కార్పోరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది రెడ్డిలు తమ ప్రాణాలు కోల్పోయారని, వారిలో ఇషాన్‌రెడ్డి, యాదవరెడ్డి వంటి ఎంతో మంది పేద రెడ్డిలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించారన్నారు. నేడు గ్రామాల్లో పేద రెడ్డిలకు ఉపాధి లేక పట్టణాల్లో కూలీ పనులు, ఆటో నడుపుకుంటూ తమ జీవితాలను వెల్లదీస్తున్నారని, అగ్రవర్ణ కులాల పేరుతో అటు రిజర్వేషన్ లేక ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీ లేక తమ ఉపాధిని కోల్పోతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు మేనిఫెస్టోను భగవద్గీతగా పేర్కొన్నారని, అందులో పేర్కొన్న ప్రతి పథకాన్ని వర్తింపజేస్తామని హామీనిచ్చి రెడ్డి సోదరులను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదల కోసం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో అమలు కోసం రెడ్డి జేఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కూడా దుబ్బాక వేదికగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో కూడా రెడ్డిలకు న్యాయం చేస్తామని చెప్పారని, ఎన్నికలు అయిపోగానే రెడ్డిలను ఈ ప్రభుత్వం దూరం పెట్టిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసే పార్టీకే రెడ్డిల మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లోపు తమ హామీలను నిలబెట్టుకోకపోతే గ్రామాల్లోకి ప్రచారానికి వచ్చే రాజకీయ నాయకులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యక్షులు బుట్టమ్మగారి మాధవరెడ్డి, గజ్వేల్ రెడ్డి జేఏసి అధ్యక్షులు కృష్ణారెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షులు గడీల జనార్ధన్‌రెడ్డి, నాయకులు అమ్మన జీవన్‌రెడ్డి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చమ్మగారి రాంరెడ్డి, అమ్మన వరదారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో శ్రావణమాస బోనాలు

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్: కుకునూరుపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం అమ్మ వారికి ఓడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో మహిళలు, సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి భోజనాలు చే శారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షలుఉ కాసం నవీన్, ఉప్పల పాండు రంగం, కుకునూరుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, మహి ళా అధ్యక్షులు స్రవంతి పాల్గొన్నారు.

ఓటరు నమోదు కేంద్రం పరిశీలించిన ఆర్డీఓ

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్: కుకునూరుల్లిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ ఆదివారం పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా, ఓటరు జాబితాలో ఓటరు పేరు లేకపోయినా బిఎల్ఓల ద్వారా నమోదు చేయించుకోవాలని, తప్పులుంటే సరి చేయించుకోవాలన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో సైతం రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కుకునూరుపలి తహసిల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, బిఎల్ఓలు శ్రీధర్, భాగ్యలక్ష్మి, పరిపూర్ణ ఉన్నారు.

ముదిరాజ్‌లకు సముచిత న్యాయం కల్పించాలి

- సిద్దిపేట జిల్లా ముదిరాజ్ నాయకులు ఎల్లా ప్రవీణ్

కొమురవెల్లి, ఆగస్టు 27, మనం న్యూస్: ముదిరాజ్‌లకు రాజకీయ పరంగా, ఆర్థికంగా ఎదుగుదలకు సముచిత న్యాయం కల్పించాలని జిల్లా ముదిరాజ్ నాయకులు ఎల్లా ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్‌లు ప్రవీణ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమురవెల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో భాగంగా ప్రభుత్వం కానీ, ప్రతిపక్ష పార్టీలు కానీ ఎవరైనా సరే ముదిరాజ్‌లకు సముచిత న్యాయం కల్పించాలన్నారు. శాసన సభ్యులు, స్థానిక సంస్థల్లో ముదిరాజ్‌లకు అవకాశాలు కల్పించాలని, ముదిరాజ్‌లకు అవకాశం ఉన్నచోట ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించాలన్నారు. లేనిపక్షంలో అన్ని నియోజకవర్గాల్లోని ముదిరాజ్‌లంతా ఏకమై ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తామని, మా ఓట్లు మేమే తెచ్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సభ్యులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్: ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మాతృమూర్తి చిట్టి లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఆదివారం మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. దేవేందర్‌రెడ్డిని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితోపాటు నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వరికగ్ ప్రెసిడెంట్ దేవి రవందర్, నాయకులు గుడాల భాస్కర్, అనంతుల ప్రశాంత్, రాగల దుర్గయ్య, నూనె కుమార్, చింతల సాయిబాబా, పోల్కంపల్లి నరేందర్, సురేందర్, అమరేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్యుల సమావేశం

- జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి

కొమురవెల్లి, ఆగస్టు 27, మనం న్యూస్: మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి ఆధ్వర్యంలో సంఘం ఏకగ్రీవ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులు పాశం రమేష్, ఉపాధ్యక్షులు మల్లం బాలయ్య, కార్యదర్శి దండు నరసింహులు, డైరెక్టర్లు తేలు పెద్దలు,మైపాల్, తేలు బాలయ్య, పుల్లంపల్లి సాయిలు, మల్లం కృష్ణయ్య, చింతల కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి నామినేషన్ పోస్టుల వరకు మత్స్యకారులకు ప్రాధాన్యత కల్పించని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. గ్రామంలో తీర్మానం చేసి తమకు సిట్లివ్వని బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయమని తీర్మానం కూడా చేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఖరి మార్చుకోకపోతే ఎన్నికల్లో బిసిలంతా ఐక్యతగా ఉండి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రసూలా బాద్ ఉప సర్పంచ్ అన్న బోయిన సురేష్, వార్డు స భ్యులు దండు బాలచందర్, సున్నం కనకయ్య, బరిగె కిష్టయ్య, మల్లన్న, నర్సింలు, దీకొండ నర్సింలు, అన్నబోయిన నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్: కొండపాక మండలం వెలికట్ట గ్రామా నికి చెందిన అమ్ముల లక్ష్మణ్ (25) అనే యువకుడు ఆదివారం ఉరి వేసుకొని ఆ త్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం వెలికట్ట గ్రామానికి చెందిన లక్ష్మణ్ తన తండ్రి ఆరు సంవ త్సరాల క్రితం మృతి చెందాడు. సోదరుడైన భాస్కర్ లక్ష్మణ్‌లను తల్లి అనసూయ ఇద్దరినీ వదిలిపెట్టి తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటి నుండి వీరిద్దరూ నానమ్మ వద్ద ఉంటున్నారు. లక్ష్మణ్ టైల్స్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మణ కొన్ని రోజుల నుండి తల్లిదండ్రులు లేరని బాధపడుతూ తాగుడుకు బానిసై తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లి వెలికట్ట శివారులోని వాగు వద్ద వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముదిరాజ్‌లకు రాజకీయాల్లో సముచిత గౌరవం కల్పించాలి

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్: ముదిరాజ్‌లకు రాజకీయాల్లో సముచిత గౌరవం ఇచ్చిన పార్టీలకే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందని కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిర్ర రాజు ముదిరాజ్ అన్నారు. ఆదివారం కొండపాక మండలం దుద్దెడలో ముదిరాజ్‌ల మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు రాష్ట్రంలోని అన్ని రాజకీయా పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఇటీవల ప్రకటించిన బిఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ల కేటాయింపుల్లో ముదిరాజ్‌లకు ఒక్క అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ముదిరాజ్‌ల మద్దతు ఉండాలంటే తప్పనిసరిగా ముదిరాజ్‌లకు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, నరసింహులు, కొండల్, భాస్కర్, సుదర్శన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

- ఎంపి ప్రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిద్దాం

దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ః త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపి రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బిఆర్ఎస్‌వి నాయకులు సంభారపు నాగరాజు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థి యువత కమిటీలు నియమించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులుగా వీరమ్మ స్వామి, ఉపాధ్యక్షులుగా మేడ్చల్ శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులుగా వీరాం నర్సింలు, ఉపాధ్యక్షులుగా గుంజ బాలకృష్ణ, సల్వార్‌లను ఎన్నుకున్నారు. స్వరాష్ట్రంలో సంక్షేమ ఆసరా పింఛన్‌లు, రుణమాఫీ, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ యువతను చైతన్యపరిచే క్రమంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరమ్మ మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్‌కుమార్, యాత్ నాయకులు, మండల నాయకులు ప్రేమ్‌కుమార్, కుమ్మరి నవీన్, రమేష్, గుంటి గోపి తదితరులు పాల్గొన్నారు.

పట్టాదార్ పాస్‌బుక్‌ల పేరుతో టోకరా !! పాస్‌బుక్‌ల పేరుతో రూ.కోట్ల కుంభకోణం!!

- తహసీల్దార్ కార్యాలయంలో పాత ఖాళీ పాస్ బుక్‌లు మాయం
- ఆ శాఖ సిబ్బంది హస్తం ఉందనే అనుమానం
- ఓ ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఖాళీ పాస్ బుక్ లు
- రూ. లక్షలు దండుకొని సొంతంగా పట్టాదార్ పాస్ పుస్తకాలపై సంతకాలు?
- వెలుగులోకి రాని అవినీతి, అక్రమ భాగోతాలెన్నో

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 27, మనం న్యూస్ : వెంకటాపురం నుగూరు మండలంలో రెవెన్యూ శాఖ పేరుతో రూ. కోట్ల కుంభకోణం జరిగిందనే ఆరోపణలు తీవ్రంగా వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో ఉండవలసిన ఖాళీ పాత పట్టాదార్ పాస్ బుక్కులు వందల సంఖ్యలో మాయమయ్యాయి అనే విషయం రహస్యంగా బయటకు పొక్కింది. ఈ పాస్ బుక్ లు గతంలోనే కార్యాలయంలోని కొందరు సిబ్బంది సహకారంతో మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి వెళ్లాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారంపై కనీసం ఇటీవల వరకు మూడున్నర సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ పాసుపుస్తకాల మాయం వ్యవహారంపై ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తహసీల్దార్ కార్యాలయం నుండి మాయమైన పట్టాదార్ పాసుబుక్ లు ... పాస్ బుక్ లను ఓ ప్రైవేటు వ్యక్తి తనకు అనుకూలంగా మలుచుకుని రూ. లక్షలాది రూపాయలు దండుకున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ కార్యాలయం లక్ష్యంగా గత మూడు సంవత్సరాలుగా మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అన్ని తానే వ్యవహరిస్తూ రెవెన్యూ సెటిల్మెంట్లతో పాటు, ఎవరికి కావాలంటే వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పిస్తానంటూ ప్రజల నుండి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేశాడని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. భూములపై వ్యామోహం ఉన్న కొందరు వ్యక్తుల వద్దకు వెళ్లి ఫలానా చోట ప్రభుత్వ భూమి ఉంది, సొమ్ములు చెల్లిస్తే పట్టాదార్ పాస్ పుస్తకాలతో సహా ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశాడని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్క ఎకరానికి రూ. 50 వేల నుండి రూ. లక్ష రూపాయల వరకు పాసుబుక్కుల పేరుతో సొమ్ములు వసూలు చేసుకున్నాడని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారాల్లో ఇటీవల వరకు ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన అధికారితోపాటు అధికార పార్టీకి చెందిన ఓ కీలక నేత మోసగాళ్లకు సహకరించారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తన వద్దనే ఉంచుకొని లక్షలాది రూపాయలు చెల్లించిన వ్యక్తులకు వారిచ్చే సొమ్ములను బట్టి పాస్బుక్ లపై ఎకరాల సంఖ్యను రాసి ముందుగానే తయారు చేసి తన వద్ద ఉంచుకున్న నకిలీ స్టాంపు ముద్రలను వేసి తానే స్వయంగా సంతకాలు చేసి కార్యాలయం ముద్ర వేసి ఎటువంటి భయం, బెరుకు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను యథేచ్ఛగా అమ్ముకానికి పెట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. నిత్యం తహసీల్దార్ కార్యాలయంలోనే అధికారితో టచ్‌లో ఉంటూ సెటిల్మెంట్ పట్టాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పిస్తానంటూ రైతుల నుండి, అమాయక ప్రజల నుండి లక్షలాది రూపాయలు డబ్బులు వసూలు చేయడం సదరు వ్యక్తికి పరిపాటిగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి.

ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాల మాయంపై విచారణ ఏది ?

తహసిల్దార్ కార్యాలయం నుండి ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాల మాయం వ్యవహారంపై కనీస విచారణ జరుపకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా డిజిటల్ పాస్ పుస్తకాలు ఇచ్చినప్పటికీ గతంలో ఉన్న ఖాళీ పాస్ పుస్తకాల వ్యవహారంపై ఎందుకు అధికారులు స్పందించడం లేదనేది అనుమానాస్పదంగా మారింది. మాయమైన ఖాళీ పుస్తకాలను కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రజలను మోసం చేసి లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదించుకునేందుకు వినియోగిస్తున్నా, అధికారులు దష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన పలు సంఘటనలు పరిశీలిస్తే ఆశ్చర్యం కలగక మానదు. కేటుగాళ్ల మాటలు నమ్మి లక్షల రూపాయలు చెల్లించి వారి వద్ద నుండి తీసుకున్న పట్టాదార్ పాస్ పుస్తకాలను తీసుకొని కొందరు వ్యక్తులు మీసేవ కేంద్రాలను సంప్రదించి తమ భూముల వివరాలు తనిఖీ చేయమని కోరగా, వాటిని ధరణి పోర్టల్ లో పరిశీలిస్తే ఆ భూముల వివరాలు, యజమాని పేర్లు అందులో చూపించకపోవడంతో కొందరు ఖంగు తిన్నట్లు సమాచారం. తమ వద్ద పట్టాదార్ పాస్ బుక్ లు ఉన్నా, భూమి తమ ఆధీనంలో లేదు. ఆన్లైన్లో వారి పేరుతో చూపించడం లేదు. చేసేదేమీ లేక కొందరు తేలు కుట్టిన దొంగల్లా మిన్న కుండిపోయారు. విషయం బయటకు పొక్కితే తమ పరువు పోతుందని కొందరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. వీరికి దొంగ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చిన కేటుగాళ్లు మాత్రం దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు.

బోడి చెరువుపైన పాసుబుక్‌లు ఇచ్చారు

మండల కేంద్రంలోని వెంకటాపురం (జి) లోని కొన్ని సర్వే నెంబర్ల పేరుతో మండల కేంద్రంలోని బోడి చెరువు పేరుతోను, అక్కడి స్థలం పేరుతో దొంగ పట్టాదార్ పాస్ పుస్తకాలు కేటుగాళ్లు ఇచ్చారు. కొందరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఇటువంటి ఆర్థిక నేరగాళ్లు తరతమ బేధం లేకుండా అందిన కాడికి డబ్బులు దోచుకోవడమే లక్ష్యంగా ప్రజలను మోసం చేస్తూ వారు మాత్రం లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. మార్కెట్లో కూరగాయలు అమ్మిన మాదిరిగా రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను వంతుల వారీగా ఒక్కో పనికి ఒక్కో రేటు కట్టి విచ్చలవిడిగా ఎటువంటి భయం లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. నకిలీ పాసు పుస్తకాలతో మోసం చేసేవారు ఒకరైతే, మీకే వరికైనా భూములు కావాలా, పట్టాతో సహా ఇప్పిస్తామంటూ మరికొందరు మార్కెట్లో తిరుగుతున్నారు. ఇటీవల కాలం వరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఇక్కడ వీధుల్లో ఉన్న సమయంలో ఆ అధికారి మనవాడే ఏ పనైనా చేసి పెడతాం, ఎకరం భూమికి ఎంత రేటు అంటూ కొందరు వ్యక్తులు బాహాటంగానే చెప్పుకుంటూ కొంతమంది వద్ద డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ వ్యక్తుల సైతం సెటిల్మెంట్ పట్టాలు ఇప్పిస్తామంటూ అమాయక ప్రజలను మోసం చేశారని ఆరోపణలు ఉన్నాయి. కానీ ఈ వ్యవహారంపై బాధితులు బయటకు రావడానికి భయపడుతున్నారు. డబ్బులు పోతే పోయాయి, తమ పరువు పోతుందంటూ వెనుకంజ వేస్తున్నారు.

రూ. కోట్ల కుంభకోణం ?

వెంకటాపురం మండలంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు వందలాది సంఖ్యలో కార్యాలయం నుండి మాయమయ్యా అంటే వాటిని కేటుగాళ్లు ఏ స్థాయిలో విక్రయాలు జరిపి ఉంటారనే దానిపైనే వ్యవహారాలు ఆధారపడి ఉన్నాయి. ఎకరానికి రూ. 50,000 నుండి లక్ష రూపాయలు వసూలు చేసిన కేటుగాళ్లు కొందరు అధికారులకు లక్షలాది రూపాయలు చెల్లించి, మిగతా మొత్తాన్ని రూ. కోట్లలో కాజేశారని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వెంకటాపురం మండలంలో జరుగుతున్న భూ అక్రమాలపై ఆ శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపితే అసలు విషయాలు బయటకు వస్తాయి. అక్రమార్కులు, గ్రేట్ గాళ్లను విచారణ జరిపి రైతులు, ప్రజలు భవిష్యత్తులో మోసపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీజేపీలోకి డాక్టర్ కాళీప్రసాద్

- ఖమ్మం సభలో అమిత్ సమక్షంలో
- పరకాల నుంచి వేలాదిమందితో సభకు
- వందలాది వాహనాలతో భారీ కాన్వాయ్

పరకాల, ఆగస్టు 27, మనం న్యూస్ : వరంగల్ జిల్లాలో తొర్రూరు కేకేఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే సమక్షంలో పరకాల నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందిన 1000 మంది ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఆ తర్వాత అక్కడి నుంచి ఖమ్మం సభకు బయలు దేరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పార్టీలో చేరుతున్నవారందరితో కలిపి సుమారు 2500 మందిని సభకు తరలి వెళ్లారు. ఖమ్మం సభలో పార్టీ అగ్రనేత అమిత్ షా సమక్షంలో డాక్టర్ కాళి ప్రసాద్ కాషాయ కండువా కప్పుకున్నారు. పరకాల నియోజకవర్గం నుంచి వేలాదిమంది. వందలాది వాహనాల కాన్వాయ్ డాక్టర్ కాళీప్రసాద్ ఖమ్మం సభకు తరలి వెళ్లి,ఈ కాన్వాయ్లోనే తన సత్తా చాటరు. అనేక రోజులుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించి ఆయన కమలం తీర్థం పుచ్చుకుంటుండడంతో నియోజకవర్గ బీజేపీ శ్రేణుల్లో సమరోత్సాహం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగుర వేస్తామన్న ధీమా వక్తం చేస్తున్నారు.

18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోండి

- తహసిల్దార్ ఎం వెంకన్న

నర్సి, ఆగస్టు 27, మనం న్యూస్ : 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలని తహసిల్దార్ వెంకన్న అన్నారు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు నూతన ఓటరు నమోదు తోపాటు పేరు చిరునామా మరి ఇతరములైన మార్పులకు చేర్పులకు స్పెషల్ డ్రైవ్‌లో అవకాశం ఉన్నందున ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో బిఎల్వోలు నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా బిఎల్వోలు చిర్ర వెంకటరెడ్డి శ్వేత శ్యామల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

- ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పాట్రిక్

హసన్‌పర్తి, ఆగస్టు 27, మన న్యూస్ : విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేస్తూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పాట్రిక్ అన్నారు. ఆదివారం చింతగట్టు క్యాంపులోని ఎంటిఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా ఆయన కళాశాల యజమాన్యంతో కలిసి చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పాస్ అయిన తర్వాత ఇంటర్మీడియట్ కోర్సు చాలా కీలకమని తెలిపారు ఈ ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రుల యొక్క ఆశయాలు నెరవేర్చాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో నత్యాలతో అలరించారు ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం జక్కుల రాజు యాదవ్, గట్టయ్య, శోభా రెడ్డి బోధన బోధనతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

వర్ధన్నపేట, ఆగస్టు 27, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గం లోని 14 వ డివిజన్ బిఆర్ఎస్ యూత్ నాయకులు కుంభం శివపటేల్ ఆధ్వర్యంలో డివిజన్ లోని బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీ లకు చెందిన సుమారు 100 మంది నాయకులను వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ సిపి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నన్నపునేని

వరంగల్ టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండేటి నరేందర్, ఎనమాముల మాజీ మార్కెట్ చైర్మెన్ తుమికి రమేష్ బాబు ఉన్నారు

ఛలో.. ఖమ్మం రైతు గోస బీజేపీ భరోసా

పరకాల, ఆగస్టు 27, మనం న్యూస్ : ఖమ్మంలో బిజెపి నిర్వహించ తలపెట్టిన రైతు గోస బీజేపీ భరోసా భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కేంద్ర రెశాఖ మంత్రి అమిత్ షాసభకు బయలుదేరిన పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి. బయలుదేరిన హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, పరకాల మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, పరకాల మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్, పాలకుర్తి తిరుపతి, వినిశెట్టి రాజేష్, జల్లెల రాజకుమార్, రాపాక వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షులుగా పోతురాజు ప్రభాకర్ ఫోటో మండల కమిటీ

హసన్‌పర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ : మాల మహానాడు హసన్‌పర్తి మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట వద్దగల ఫంక్షన్ హాల్ లో జిల్లా నాయకులు దావ రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన పోతురాజు ప్రభాకర్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు సాదు కుమారస్వామి, జోరుక మల్లేష్, ప్రధాన కార్యదర్శులు దిడ్రి సాంబయ్య, కాందారి రాజకుమార్, కోశాధికారి పుప్పల గణపతి, మద్దెల తిరుపతి ఎన్నుకున్నారు.

ఘన్‌పూర్‌లో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య పోటీ

- బిజెపి మూడవ స్థానం తప్పదు
- రాజకీయ పరిశీలకుల వాదనలు

స్టేషన్గన్పూర్, ఆగస్టు 27, మనం న్యూస్ : స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ ఉంటుందని బిజెపికి అంత అనుకూల పవనాలు లేవని స్టేషన్గన్పూర్ రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలోని కొంతమంది రాజకీయ పరిశీలకులతో మనం రిపోర్టర్ పలు అంశాలపై చర్చించగా. ఇటీవల కాలంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గము నుండి కడియం శ్రీహరికి టిఆర్ఎస్ టికెట్ రావడంతో గ్రామాలలో పార్టీ కార్యకర్తలలో నాయకులలో కొంత ఉత్సాహ వాతావరణం నెలకొంది ఎందుకంటే టికెటు తీసుకుని వస్తున్న సందర్భంలో భారీ ర్యాలీ నిర్వహించడమే కాకుండా తన బలం ఏమిటో నిరూపించుకున్నాడు కడియం శ్రీహరి. %శీ%% ఇక ఇతర పార్టీలే కాదు సొంత పార్టీలో సైతం కడియం శ్రీహరిని ఓడించడం కష్టమే అంటూ ప్రచారం జరుగుతున్న సందర్భంలో వివిధ రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు 1994లో స్టేషన్గన్పూర్ నియోజకవర్గానికి వచ్చిన కడియం శ్రీహరి గెలుపొంది చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మంత్రులుగా పని చేశాడు రెండుసార్లు మూడు మండలాల ప్రజలకు మాత్రమే తెలుసు.... అయితే ఇప్పుడు లింగాల ఘన్పూర్ రఘునాథపల్లి మండలాలకు కూడా ఆయన ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. స్టేషన్గన్పూర్. జఫర్గడ్ చిల్పూర్ మండలాలలో కడియం శ్రీహరికి కొంత పట్టు ఉంటుంది ఎందుకంటే గతంలో మంత్రిగా పనిచేసినప్పుడు ఈ మండలాల అభివద్ధి కోసం తన వంతు కషి చేశాడు ఎమ్మెల్సీగా. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ మూడు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు మమేకమై ఆయన కోసం పనిచేస్తున్నారు దీనికి తోడు ప్రజల దీవెనలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి ఎందుకంటే ఆయన ప్రతినిత్యం ఈ మండలాలకు సంబంధించిన అనేక అభివద్ధి కార్యక్రమాలలో కూడా పనిచేశాడు ఇక కొత్తగా లింగాల ఘనపూర్. రఘునాథపల్లి మండలాలలో మొదటిసారిగా ప్రచారానికి వెళ్లబోతున్నాడు అయితే అక్కడ కూడా నాయకత్వం బలంగానే ఉంది కార్యకర్తలను కలుపుకొని నాయకత్వం కూడా ఉంది దీనికి తోడు కడియం శ్రీహరి తెలియని వ్యక్తి కాదు. మరో రెండు మండలాలు ధర్మసాగర్ వేలేరు గ్రామాలలో గతంలో కూడా కడియం శ్రీహరి ప్రాతినిధ్యం వహించాడు కాకపోతే కొన్ని గ్రామాలు మాత్రమే ఈ నియోజకవర్గంలో ఉన్నాయి ఆ నియోజకవర్గాలకు సంబంధించి నటువంటి అభివద్ధి పనులు కూడా ఈయన చేశాడు దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈసారి ఆయనకు టికెట్ కేటాయించి పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేసేందుకు సిద్ధపడుతున్నారు ఎందుకంటే మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఇచ్చే పట్టాలంటే ఇలాంటి నాయకులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ కేటీఆర్ .కెసిఆర్ కవిత. హరీష్ రావు .లాంటి వారు ప్రతి చోటా చెబుతున్నారు కాంగ్రెస్కు ఇక్కడ ఇంకా టికెట్టు ఎవరన్నది తేల్చుకోలేకపోతున్నారు అయితే టికెట్ కోసం మాత్రం ఇందిరా .అమతారావు డాక్టర్ కష్ణ చేపూరి వినోద్ లాంటి వారు అధినాయకత్వానికి టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు సరే ఎవ రికి ఇస్తారు అన్నది వారే తేల్చాల్సింది గ్రామాలలో ఇప్పటికీ కాంగ్రెస్ పట్టు బాగా ఉంది స్టేషన్గన్పూర్ లో కొన్ని ఎంపీటీసీలను సర్పంచ్లను సైతం గెలుచుకున్నారు సొసైటీ చైర్మన్ సొంతం చేసుకున్నారు రఘునాథపల్లి మండలం ఎంపీపీ కైవసం చేసుకున్నారు. జఫర్గడ్ మండల కేంద్రంలో సర్పంచ్ని అప్పట్లో గెలుచుకున్నారు లింగాల ఘన్పూర్. స్టేషన్గన్పూర్ చిల్పూరు జఫర్గడ్ రఘునాథపల్లి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అంటే తెలియని వారు కాదు ముఖ్యంగా ఇందిరా గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి 65 వేల కోట్లు సాధించారు గతంలో ఇక్కడ నుండి డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందాడు. భువనగిరి ఆరోగ్యం. ఇతర నాయకులు సైతం ఇక్కడ గెలిచి మంత్రి పదవులు చేపట్టారు కాంగ్రెస్ కంచుకోట ఒకరకంగా చెప్పాలంటే స్టేషన్గన్పూర్ నియోజకవర్గం నాయకుల సమైక్యత లేకపోవడం వల్లే ఇతర పార్టీల నాయకులు గెలుస్తున్నారని విశ్లేషకులు అనేకసార్లు తేటతెల్లంగా చెప్పారు బిజెపికి ఈ మండలాలలో పెద్ద అనుకూల పవనాలు లేవని కార్యకర్తలు లేదని మండల కమిటీలు మాత్రం అంతంతే పనిచేస్తున్నాయని గ్రామ కమిటీ లేకపోవడంతో ప్రజల వద్దకు తీసుకెళ్లే కార్యకర్తలు లేరని నాయకులు మాత్రం వస్తూ వెళుతున్నారు ఆది నాయకత్వం సమావేశాలు సభలు నిర్వహిస్తున్నారు.

ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్న ఓట్లు వేయడానికి ప్రజలకు సిద్ధంగా లేరని పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు గుండె విజయ రామారావు బొజ్జపల్లి సుభాష్. మాదాస్ వెంకటేశు. ప్రధానంగా పోటీలో ఉంటున్నారు అయితే అధినాయకత్వం ఎవరికీ ఇస్తారు అన్న దివేచి చూడాలి ఎవరికిచ్చినా మాత్రం మూడో స్థానంలో బిజెపి ఉంటుందని అంచనాలు వేస్తున్నారు ఓట్లు ఎంత శాతం సాధిస్తారని కూడా ఒకరకం గా చెప్పాల్సిందే ఇక వామపక్షాలు సిపిఐ సిపిఎం పార్టీలకు కొంత బలం ఉంటుంది ఇక్కడ సర్పంచులు ఎంపీటీసీలు ఒకానొక సందర్భంలో వైస్ ఎంపీపీ లను సైతం ఇక్కడ చేజిక్కించుకున్నారు అయితే టిడిపిలో ఉన్నప్పుడు టిడిపి. సిపిఎం. సిపిఐ. కలిసి పని చేస్తే ఎవరికైనా జడుపు పుట్టేది నిన్నటి వరకు టిఆర్ఎస్ తో కమ్యూనిస్టులు ఉంటారనుకుంటే ఆది నాయకత్వం టిఆర్ఎస్ కలిసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇక ఒంటరిగా పోటీ చేస్తారా లేక కాంగ్రెస్తో కలిసి పని చేస్తారా వేచి చూడాలి కాంగ్రెస్తో కలిసి పని చేస్తే కొంత టిఆర్ఎస్కూ ఇబ్బందికరంగా ఉంటుంది బీఎస్పీ. ఇక ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎవరైనా నిలబడతారా నిలబడితే ఏ పార్టీలకు నష్టం జరుగుతుంది ఎవరికీ లాభం జరుగుతున్న ది అనేది తేల్చాలంటే అభ్యర్థులు ప్రకటన తర్వాతనే తేల్చవచ్చునని అభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా స్టేషన్గన్పూర్లో టిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీలో మాత్రమే పోటీలో ఉంటాయని ఈ ఇద్దరిలో గెలుపు ఎవరిని అనేది చూసుకుంటే అభ్యర్థుల తుది ప్రకటన తర్వాతనే తేల్చి చెప్పవచ్చునని అంత వరకు వేచి చూడాలని మరో కొంత సమయము ఉన్నదని అభ్యర్థుల ప్రక టనల మరియు బి ఫారాలు చివరకు నిలిచేది ఎవరు గెలిచేది ఎవరు అంటూ రాజకీయ పరిశీలకుల భావనను తమ అభిప్రాయాలను మనం రిపో ర్టర్‌తో పంచుకున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

కాటారం, ఆగస్టు 27, మనం న్యూస్ : నిరుపేదలైన ఎస్సీ ఎస్టీల అభివద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆదివారం అన్నారు. శనివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కర్కే ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తే దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పాలనలో దళిత, గిరిజనుల ధన, మన, ప్రాణాలకు రక్షణ లే కుండా పోయిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జిల్లా మండల నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం

ఎల్బీనగర్, ఆగస్టు 27, (మనం న్యూస్): లింగోజిగూడా డివిజన్ పరిధిలోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్ నందు లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి ని సన్మానించారు.పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంక కొన్ని చిన్న,చిన్న సమస్యలు ఉండడం జరిగింది అని తెలిపారు.వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఖాళీ స్థలలలో నూతన పార్కులు నిర్మించాలని కోరారు.మరియు సీనియర్ సిటిజన్ల కోసం భవనాలు నిర్మించాలని కోరారు.నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే కొన్ని చోట్ల సబ్ రోడ్ల నందు రోడ్లు వేయాలని కోరారు. లో వోల్టేజ్ సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయాలని కోరారు.నూతన సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేయాలని కోరారు. బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. అలాగే సరూర్ నగర్ చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఎర్పాటు చేయాలని కోరారు. కొన్ని కాలనీల యందు కమ్యూనిటీ హాల్స్ శిథిలావస్థకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు.అలాగే సబ్ రోడ్లు మరియు ప్రధాన రహదారుల మీద స్పీడ్ బ్రేకర్స్ ఎర్పాటు చేయాలని కోరారు.అలాగే కొన్ని కొన్ని కాలనీల ఓపెన్ స్థలాల్లో అపరిచిత వ్యక్తులు బహిరంగంగా మద్యపానం సేవించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు.గతంలో చిన్నపాటి వర్షానికి లింగోజిగూడా డివిజన్ మొత్తం వర్షపునీటితో అతలాకుతలం కావడం జరిగేది.ఇండ్లలోకి నీరు వచ్చి నిత్యావసర వస్తువులు మొత్తం నీటిపాలు కావడం జరిగేది.రోడ్డు రవాణా స్తంభించేది.కానీ ఇప్పుడు నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు చేపట్టి వరదనీటి సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పుడు ఎంత పెద్ద వర్షం పడిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షపునీరు సాఫీగా పోవడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.మీరు ఎంతో ఉదారమైన మనస్సుతో బాక్స్ డ్రైన్స్ పనుల కోసం స్థలాలు కూడా ఇవ్వడం జరిగింది.మీ అందరి సహకారంతో అట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు త్వరత్వరగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో వేసిన డ్రైన్స్ చిన్నగా అయి డ్రైన్స్ పొంగడం జరుగుతున్న నేపథ్యంలో అట్టి డ్రైన్స్ స్థానంలో నూతన డ్రైన్స్ పనులు నిర్మిస్తామని తెలిపారు. అలాగే లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.కరెంటు పోల్స్ ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి నూతన పోల్స్ ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే దెబ్బతిన్న బి.టి.మరియు సీ.సీ. రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. గతంలో సీ.సీ.కెమెరాల కోసం మా యొక్క కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన వారి అందరికి తప్పకుండా సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే మంచినీటి సమస్య ఎక్కడ ఉందో గుర్తించి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.

ప్రణాళికబద్దంగా అన్ని కాలనీ వాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి కొన్ని రోజుల్లో లైట్స్ వెయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఓపెన్ స్థలం ఉన్న కాలనీల యందు కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేస్తామని తెలిపారు.వర్షపునీరు చేరడం వల్ల కొ న్ని కాలనీలు మునగడం జరుగుతున్న విషయం మాదృష్టికి తీసుకువచ్చారు. దానిలో భాగంగా అట్టి సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్స్ పనులు చేపట్టడం జరిగింది అని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్స్ కూడా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే అవసరం ఉన్న చోట స్పీడ్ బ్రేకర్స్ ఎర్పాటు చేయిస్తామని తెలిపారు.అలాగే వృధాగా ఉ న్న పార్కులను అభివృద్ధి చేసి,అందులో బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఓపెన్ స్థలాల్లో అపరిచిత వ్యక్తులు మద్యపానం సేవిస్తున్న వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్. బి. నగర్ కూడలిని ఫ్రీ సిగ్నల్ వ్యవస్థగా చేయడం జరిగిందని తెలిపారు. వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి ప్రసన్న,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్,సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి,నర్రె శ్రీనివాస్,తిలక్ రావు,రాకేశ్ తాగూర్,భాస్కర్ గంగపుత్ర, నర్సింహాగుప్తా,అనంద్ గౌడ్,ఇంద్రజీ,ఆశిష్,కుమార్,ప్రకాష్ మరియు వివిధ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

యాలాల్, ఆగస్టు 27, మనం న్యూస్: రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతులమీదుగా హైదరాబాద్ లోని లక్ష్మీ కన్వెన్షన్ మెగా రెసిడెన్సి కర్మన్ఘాట్ ఆర్యవైశ్య భవన్లో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అందుకున్నారు. ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాటాడుతూ. ఇప్పటికే రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా నియమించడం ఆర్యవైశ్యులకు సేవ చేయడంలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందించి వారి తోడ్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా కూడా పనిచేశారు.

13వ రోజుకు చేరుకున్న కాంట్రాక్టు ఏఎన్ఎమ్‌ల సమ్మె

- కళ్ళకు గంతలు కట్టి నిరసనలు తెలుపుతూ కాంట్రాక్టు ఏఎన్ఎమ్‌ల ధర్నా

కోడంగల్ ఆగష్టు 27 మనం న్యూస్: తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఏఎన్ఎంలు చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా ఆదివారం రోజు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కళ్ళకు గంతలు కట్టి నిరసనతో సమ్మె చేపట్టారు. కాంట్రాక్టు ఏఎన్ఎంలతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గత 20 ఏళ్లుగా కష్టపడుతున్న వారి డిమాండ్లను పెద్ద మనస్సుతో సర్కారు నెరవేర్చాలని కోరారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన సెకండ్ ఏఎన్ఎంలను తక్షణమే క్రమబద్ధీకరించాలని, ఇటీవల విడుదల చేసిన ఎంపీహెచ్ఏ నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కాంట్రాక్టు ఏఎన్ఎం నాయకులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టియస్ సిపిఎస్ ఈయు మండలాధ్యక్షుడిగా ఇల్లూరి క్రాంతి కుమార్

కోడంగల్, ఆగష్టు 27, మనం న్యూస్: టియస్ సిపియస్ ఈయు ఆధ్వర్యంలో కోడంగల్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో కోడంగల్ మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టియస్ సిపియస్ ఈయు జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ళ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడుగా ఇల్లూరి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దినేష్ సింగ్, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సహ అధ్యక్షుడుగా సేవ్యనాయక్, గోపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా అశోక్, ఐసాక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్ రావు, జైపాల్ నాయక్, కరుణాకర్, రఘు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఆగస్టు 27, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో ధారూర్ మండల పరిధిలోని అవుసుపల్లి గ్రామ కమిటీ బిజెపి మాజీ అధ్యక్షులు శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు సాయికుమార్ వికారాబాద్ మండలం పరిధిలోని కొటాలగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, వారి అనుచరులు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి 100 మంది భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరారు.వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిస్తూ. వారికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిపై విచారణ చేపట్టాలి

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎంఇఓ

మరిపెడ, ఆగస్టు 27, (మనం న్యూస్): మరిపెడ మండల విద్యాధికారిగా పని చేస్తున్న పూల్ చంద్ మండల విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, ఒక సంఘానికి కొమ్ముకాస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని టీఎస్ యూటీఎఫ్ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోవర్ధన్, ప్రభాకర్‌లు ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండల విద్యాశాఖాధికారి పూల్ చంద్ కొన్నెళ్లుగా ఎమ్మార్సీ నిధులను దుర్వినియోగం చేశారని, భవనం లో కనీస సదుపాయాలు లేవని ఆరోపిస్తు నిధుల వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలన్నారు. కో- ఆర్డినేషన్ మీటింగ్ ను తూ తూ మంత్రంగా జరిపి టీఎస్ యూటిఎఫ్ సంఘ నాయకులను అవహేళన పరిచి అక్రమ డిప్యూటేషన్ల కు తెర లేపారని ఓరల్ డిప్యూటేషన్లతో పేరుతో విద్యావ్యవస్థను తప్పు పట్టిస్తున్నారని, కొందరు ఉపాధ్యాయులు మెడికల్ తదితర సెలవులు వాడుకున్నప్పటికి అవి వారి సేవా గ్రంథాల్లో నమోదు కావటం లేదని, కొందరు అర్హత లేని ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను ఇష్టారాజ్యంగా మంజూరు చేశారని ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్ళకుండా, బయోమెట్రిక్ వేయకుండగానే ఫోర్జరి సంతకాలతో జీతం పొందుతున్నారని. ఇవన్ని తెలిసిన కూడా ఎంఈవో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మరిపెడల మండల ఎంఆర్ సి నిధుల వినియోగం, అక్రమ ఓరల్ డిప్యూటేషన్లు, ఇష్టారాజ్యంగా ఇచ్చిన పలు ప్రాసీడింగ్ లపై ఉన్నతాధికారుల తో విచారణ జరిపిస్తే మరిన్ని నిజాలు వెలుగు చూస్తాయన్నారు. ఇప్పటికైనా ఎం ఈ ఓ సరియైన పద్ధతి అలవరచుకోవాలని లేనిచో జరగబోయే పరిణామాలకు ఎం ఈ ఓ భాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

మహిళలే దేశానికి శ్రీరామరక్ష

- తెలంగాణలో మహిళా మణులకు ప్రాధాన్యం
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, ఆగస్టు 27, (మనం న్యూస్): దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఆదివారం శ్రీ తులసి మండల సమాఖ్య ఏడవ వార్షిక మహాసభకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా స్వాగత పలికారు. మహిళ సంఘాల సభ్యులకు రూ.2 కోట్లు శ్రీనిధి, రు. 7 కోట్లు బ్యాంక్ లింకేజి ద్వారా చెక్కును మంత్రి అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి నెంబర్వన్గా నిలిచాయన్నారు. మహిళల సురక్షణ సాధికారత స్వావలంబన సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.గత పాలకులు మహిళలను పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో వారికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. తెలంగాణలో అన్ని స్థాయిల పోస్టుల్లో మహిళా ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారన్నారు. మహిళలు అర్థికంగా బలపడితే ఆయా కుంటుంబాలు బాగుపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు ఇస్తూ పెద్దన్నగా ఆదుకుంటోదన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ తకువ ఉండేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలువడం గర్వకారణమన్నారు. మహిళలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తుచేశారు. మహిళలకు గొప్పగా తమ రంగాల్లో రాణిస్తున్నారని మంత్రి పేరొన్నారు. గతంలో కరువుకాటకాలతో ఇబ్బంది పడుతూ మహిళలు తాగు నీటికి బిందెలు పట్టుకొని వెళ్లేవారని, ఇప్పుడు సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించి, మహిళల కష్టాలు తీర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మి రామచంద్రయ్య శర్మ, శోభ, చిలకమ్మ, మంజుల, తారపూలాసింగ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సబితావెంకన్న, ఏపీడీ వెంకట్, ఎపియం నరేంద్ర కుమార్, సిసిలు, సిఏలు, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా బహిరంగ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

తొర్రూర్, ఆగస్టు 27, (మనం న్యూస్): ఖమ్మంలో ఆదివారం జరిగిన భారత హోంశాఖ మంత్రి అమిత్ షాబహిరంగసభ కు తొర్రూరు నుండి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. తొర్రూరుశాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది తరలి వెళ్ళడం జరిగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య,లేగా రాంమోహన్ రెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ తెలంగాణ లో కమలం జెండా ఎగురవేయడానికి బీజేపీ అగ్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని దీనిలో భాగంగా ఈ రోజు అమిత్ షా భారీ బహిరంగసభ లో పాల్గొని ఎన్నికల శంఖారావం పూరించాడని అని తెలిపారు.అమిత్ షా బహిరంగ సభ తో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించనున్నాయని తెలిపారు.ప్రజల్లో బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఈ భారీ బహిరంగసభ కు నిదర్శనం అని తెలిపారు. కేసీఆర్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించి ప్రజల ద్రృష్టిని మళ్ళిస్తూ రాజకీయ పబ్బం గడుపు తున్నారు అని తెలిపారు.కేసిఆర్ ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఈసారి కేసీఆర్ కు భంగపాటు తప్పదు అని తెలిపారు.బీజేపీ జాతీయ నాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది అని ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో కమలం జెండా ఎగురడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,జలగం రవి, గట్ల భరత్, విజయ్ కుమార్, వినయ్ శర్మ,కాగు నవీన్,నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, ప్రశాంత్, శ్రీనాథ్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వికారాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్: వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి టెక్స్ టైల్స్ ను ప్రారంభించిన వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, డిక్లరేషన్ ముందు కర్ణాటకలో అమలు చేయండి

- ధారూర్ మండల సోషల్ మీడియా ఇన్ఛార్జ్ విజయ్

వికారాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్: చేవెళ్ల సభలో కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సీ.ఎస్టీ డిక్లరేషన్ పై ధారూర్ మండలం సోషల్ మీడియా ఇన్ఛార్జ్ విజయ కుమార్ మండిపడ్డారు.ఈ డిక్లరేషన్‌ను దేశవ్యాప్తంగా ప్రకటించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ముందు కర్ణాటక రాష్ట్రంలో అమలు చేసి, తెలంగాణలో చెప్పాలన్నారు. కర్ణాటకలోఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు.

నిరుపేద టైలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉషోదయ వాకర్స్

మహబూబాబాద్, ఆగస్టు 26 (మనం న్యూస్) : మహబూబాబాద్ పట్టణం లోని పాత బజారుకు చెందిన నిరుపేద టైలర్ బాయిని వెంకన్న కుటుంబానికి ఉషోదయ వాకర్స్ సభ్యులు తమకు తోచిన సహాయాన్ని సేకరించి రూపాయలు 31, 753 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. పేదలను ఆదుకోవడం అసోసియేషన్ బాధ్యతగా గుర్తించి ఆదుకుంటు న్నట్లుగా వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాకింగ్ చేసి వ్యాయా మ చేసి తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అసోసియే షన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ అసోసియే´షన్ ప్రధాన కార్యదర్శిలు పాల బిందెల మల్లయ్య ఆకుల సాం బయ్య గౌరవ అధ్యక్షులు బోనగిరి రవీంద్ర గుప్త ఉపాధ్యక్షులు దాసరి ప్రసాద్ కార్యదర్శి కన్నా అశోక్ బాబు కార్యనిర్వాహక కార్యదర్శి కాపరబోయిన శ్రీనివాస్ కార్యదర్శి వర్గ సభ్యులు అప్పట్లో వెంకన్న ఆవారి రంగన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పేట జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేశాం

- విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట ఆగస్టు 27, మనం ప్రతినిధి : సూర్యపేట జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, తన శ్వాస ఉన్నంతవరకు ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తునే ఉంటానని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం బానుపూరి టైలర్స్ అసోసియేషన్ సభ్యులకు జాకీ మిషన్స్‌ను స్థానిక ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌లో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పట్టణాన్ని ఇంకా రెండింతలు అభివృద్ధి చేస్తానని గతంలో శాంతి భద్రతలు ఎలా ఉండేవో ప్రజలకు తెలుసునని ఇప్పుడు ఎవరి పనులు వారే చేసుకుంటు సంతోషంగా జీవిస్తున్నారని గుర్తు చేశారు. ఓటు మన రాతను నిర్ణయిస్తుందని, ఇది ఎప్పటికి ప్రజలు గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. నవయుగంలో కొత్త కొత్త డిజైన్లతో అందంగా అందరు కనిపిస్తున్నారంటే టైలర్ వృత్తి దారుల కృషి ఫలితమేనని జాకీ మీషన్‌ల వల్ల శారీరకంగా టైలర్లకు శ్రమ తగ్గుతుందని అందుకే వీటిని అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో 215 మందికి మిషన్‌లను అందజేశామని రూ. 47,70,850 లతో జాకీ కుట్టుమిషన్లను కొనుగోలు చేయడం జరిగిందని, గతంలో 135 మంది, ఇప్పుడు 215 మందితో కలిపి 350 మిషన్‌లను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరికొంతమందికికూడా అందజేస్తామని సంఘ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్షుడు నగేష్ కోరారని త్వరలో స్థల పరిశీలన చేసి కేటాయిస్తానని హామి ఇచ్చారు. భారత దేశంలోనే ఎక్కడాలేని పథకాలు ఇక్కడ ఉన్నాయని, పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వ్యాపారాలు పెడుతున్నారని, గతంలో సికింద్రబాద్, హైదారాబాద్‌లలోనే షాపింగ్‌మాల్స్ ఉండేవని ఇప్పుడు జిల్లా కేంద్రంలో కూడా పోటీ పడి పెడుతున్నారని, దీనికి కారణం ప్రజలు ఆర్థికంగా బలపడి కొనుగోలు శక్తి పెరగడమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌డిఓవీరబ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిసి సంక్షేమ అధికారిణి అనసూర్య, యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మేళ్ళచెర్వు, ఆగస్టు 27, మనంన్యూస్: అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మేల్యే క్యాంపు కార్యాలయంలో మేళ్ళచెర్వు మండలానికి చెందిన జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మేళ్ళచెర్వు మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి సానుకూలంగా స్పందించి అర్హులైన జర్నలిస్టుందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధరవత్ రవీందర్‌నాయక్, జర్నలిస్టులు చింతారెడ్డి గోపిరెడ్డి, గొట్టే వెంకట్, ప్రధాన కార్యదర్శి విజయ్‌శంకర్, వీరస్వామి, ఆంజనేయులు, గోపిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న గంగమ్మ జాతర

హుజూర్‌నగర్, ఆగస్టు 27, మనంన్యూస్: పట్టణంలోని ప్రజాభవన్‌లో ఆదివారం యాదవ కులపెద్దల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతిసంవత్సరం శ్రావణమాసంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర నిర్వహణ పై కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా సెప్టెంబర్ 3న జరిపేందుకు తీర్మాణం చేశారు. పట్టణంలోని యాదవ కులస్తులందరూ 3న జరిగే గంగమ్మ జాతరలో కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు జక్కుల వెంకయ్య, యల్లావుల రాములు, గొట్టే వెంకట రామయ్య, జక్కుల మల్లయ్య, జక్కుల నాగేశ్వర్‌రావు, పచ్చిపాల చంటి, గొట్టే నాగరాజు, పాశం రామరాజు, జక్కుల శంభయ్య, గొల్లగోపు నవీన్, యల్లావుల రాము, తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 27, మనంన్యూస్: 18సంవత్సరాలు నిండిన యువతియువకులందరూ తప్పనిసరిగా ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పోలింగ్‌కేంద్రాలను ఆదివారం ఆయా మండలాల తహశీల్దార్లతో కలిసి తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారిపేర్లను తొలిగించుట, కొత్త ఓటర్ల దరఖాస్తు స్వీకరణ, ఆడ్రస్ మారినవారి వివరాలు సేకరించి వారి పాత అడ్రస్‌లో ఓటు హక్కు తొలగించి ఉన్నచోటకు మార్చుట తదితర అంశాలపై బీఎల్‌వోలకు అవగాహణ కల్పించారు.

సెప్టెంబర్ 2,3 తేదిల లో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాతో మార్పు లుచేర్పులపై ప్రజలకు అవగాహణ కల్పిస్తామని 19వరకు దరఖా స్తు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగా ర్జున్‌రెడ్డి, ఎలక్షన్ డిటి కమలాకర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం వట్టె పోరాడుతాడు
- పది సంవత్సరాలలో లేని అవినీతి ఆరోపణలు నేడు గుర్తోచ్చాయా
- మంత్రి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జానయ్య
- జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలీ, దగ్ధం
- ప్రజా క్షేత్రంలో తెల్చుకుంటామంటున్న..... డిసిఎంఎస్ చైర్మన్ సతీమణి రేణుక

సూర్యాపేట ఆగస్టు 27, మనం ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గంలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి బెదిరిస్తున్నాడని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ సతీమణి వట్టె రేణుక విమర్శించారు. ఆదివార్ం జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లోని ఆయన నివాసం నుండి సూమారు 500 పై చిలుకు నాయకులు, కార్యర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీని స్థానిక జనగాం క్రాస్ చౌరస్తా వరకు నిర్వహిస్తుండగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే అక్కడికి చేరుకున్న డిఎస్పీ నాగభూషణం, సిఐలు ఆశోక్, రాజశేఖర్‌లు తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తమను మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేస్తున్నా

డని, దీనికి ప్రధాన కారణం ఇటివల కాలంలో వట్టె జానయ్య యాదవ్ ప్రజాభిష్టం మేరకు బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం మంత్రిని నిలదీసినందుకు ఒకే రోజు 74 కేసులు తమ భూములను కబ్జా చేశారనే సాకుతో జానయ్యపై కేసులు పెట్టించారని, ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిసంవత్సరాలుగా మంత్రికి కుడి భుజంలా ఉండి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మంత్రి గెలుపే లక్ష్యంగా పని చేసిన వ్యక్తి నేడు బిసి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాడనే ఉద్దేశ్యంతో, తమ బడుగు బలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయన్ని ఎదిరించినందుకు పాలక పక్షపార్టీ స్థానిక మంత్రి అక్రమ కేసులు బనాయించి జానయ్యను బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజ్యంగంలో బిసిలకు రావాల్సిన హక్కులను నాయకులు కాలరాస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితులలో సహించేదే లేదని, మంత్రి ఆగడాలను సూర్యాపేట నియోజకవర్గం ప్రజల ముందు బయటపెడతానని జానయ్య మిడీయాముందుకురావడంతో తన గొంతును నొక్కేందుకు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఎన్ని అక్రమ కేసలు పెట్టించిన భయపడే ప్రసేక్తేలేదని, తన భర్త బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కొరకు దేనికైన సిద్ధమేనని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నుండే శాసన సభ్యుడుగా పోటీ చేసి బహుజన వాదాన్ని ప్రజల ముందు పెడతామని హెచ్చరించారు. జానయ్య బలహీన వర్గాల తరుఫున పోటీ చేస్తే మంత్రి జగదీష్‌రెడ్డి ఓటమి ఖాయమనే భయంతో తన భర్తను భయభ్రాంతులకు గురిచేసి పిడియాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని మంత్రి వ్యూహరచనలు చేస్తున్నాడని దీనిని రాబోయే రోజుల్లో ప్రజ లే తిప్పి కొడతారని పేర్కొన్నారు. అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన తెలిపారు. అక్కడే ఉన్న పోలీసులు సర్ధిచెప్పడంతో వెనక్కు తిరిగి వెళ్లిపోయారు. ఈ నిరసన ర్యాలీలో చాంద్‌పాష, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలి

- ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 27, మనంన్యూస్ఫ గ్రామ దేవతలను ప్రతి శ్రావణ మాసంలో పూజించి మొక్కులు చెల్లించుకోవడం మన తెలంగాణ సంస్కృతి అని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మళ్ళీ గెలుస్తానని అందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూలమాలలు, పట్టువస్త్రాలతో అలంకరించి మొక్కులు చెల్లించారు. భక్తులు ఉదయం నుండే బోనాలు వండుకుని అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెన

లతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం, కోనుగంటి కన్నారెడ్డి, బొమ్మగాని శ్రీను, చామకూరి మధు, కొత్త వీరయ్య, యడ్ల కోటిరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస్‌పురంలో మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి, సర్పంచ్ పత్తిపాటి రమ్యనాగరాజు, గ్రామ పెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. బూరుగడ్డలో.... మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఆదివారం అత్యంత వైభవంగా ముత్యాలమ్మ జాతర జరిగింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలీమారం జాన్‌బేగం, మాజీ సర్పంచ్ రాధికఅరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

వట్టె జానయ్యను వెంటనే అరెస్టు చేయాలని ధర్నా

సూర్యాపేట టౌన్ ఆగస్టు 27, మనం న్యూస్: డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ తమ భూములను కబ్జా చేశాడని ఆరోపిస్తు బాలెంల, పిల్లలమర్రి, వరుధిని నగర్‌లకు చెందిన బాధితులు తమ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు ఆదివారం జనగాం క్రాస్‌రో డ్డులోని జాతీయ రహదారిపై గంట పాటు ప్లకార్డులతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కబ్జాకు గురైన బాధి తులు మాట్లాడుతూ అధికార బిఆర్‌ఎస్ పార్టీని అడ్డం పెట్టుకునితమ భూములను ఆక్రమించాడని, ఇదేమని ప్రశ్నిస్తే ఆయన అనుచరులతో దాడి చేయించాడని, బాధితులు మిడీయాముందు వాపోయారు. గత పది సంవత్సరాల నుండి తమ పోరాటం కొనసాగిస్తునే ఉన్నా మని, కాని ప్రతి సారి తన అధికార పలుబడిని ఉపయోగించి న్యాయం జరుగకుండా చేశాడని ఆరోపించారు. పైస పైసా కుడబెట్టుకుని కొనుగోలు చేసిన తమ భూములను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తమను బెదిరించి భూములను లాక్కున్నా డని, ఇదేమని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, వట్టె జానయ్య యాదవ్ నుంచి తమకు ప్రాణహాని ఉందని,

వెంటనే ఆయనను అరెస్టు చేయాలని బాధితులు వెడుకొన్నారు. ఈ ధర్నాలో వల్లెం శేఖర్, రామోజు శ్రీనివాసచారీ, గాయం పద్మా, ఎర్ర భద్ర రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ రావడం ఖాయం

సూర్యపేట టౌన్ ఆగస్టు 27, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార లోకి రాగానే మాల మాదిగలకు, ఉపకులాలకు మూడు కార్పోరేషన్‌లను ఏర్పాటు చేసి ఒక్కొక్క కార్పోరేషన్‌కు రూ. 750 కోట్లు కేటాయిస్తామని, ఎస్టీలకు తుకారం, ఆదివాసి, సంతు సేవాలాల్ లంబాడిలకు గిరిజన కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఒక్కొక్క దానికి రూ. 500 కోట్లు కేటాయిస్తామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి రూ. 10వేలు, ఇంటర్ విద్యార్థులకు రూ. 15000, డీగ్రీ, పోస్ట్ గ్రాడ్యూయేషన్‌కు రూ. 25వేలు, రూ. లక్ష కేటాయిస్తామని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంత్రి హయంలో అవినీతి పరులు అక్రమంగా భూదందాలు చేస్తు అక్రమణలకు దిగుతున్నారని, జిల్లాలో లాండ్,సాండ్, లిక్కర్ మాఫియా కొనసాగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, వెలుగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, 27, మనం న్యూస్: సెప్టెంబర్ 01 తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య అన్నారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, నూతన పెన్షన్ విధానాన్ని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయులపై ఉన్న కోర్టు కేసులను పరిష్కరించి బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులను కల్పించాలని కోరారు. మన ఊరు మన బడికార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, పారిశుధ్య కార్మికులను నియమించాలని, విద్యా వ్యవస్థలలో మిగిలిన ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం సభ్యులు రాములు, అనిల్‌కూమార్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణభారతి, వీరారెడ్డి, వెంకన్న, దామోదర్ తదిరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్, ఆగస్టు 27, మనంన్యూస్: సాగర్ ప్రాజెక్ట్‌లో 518 అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎడమ కాలువ పరిధిలోని 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిల వెంకటయ్య, చందాల భిక్షం, చేకూరి తిరపయ్య, అన్నపునేని మాధవ రావు, వీరమల్లు చిన్నసాయిలు, ఆంజనేయులు, పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్ ఆగస్టు 27, మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని జాతీయ రహాదారిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగిందని క్రమశిక్షణ, ఇంటర్నల్ అడిట్ కమిటీ తెలిపింది. అధ్యక్షుడుగా బెలిదె శ్రీనివాసులు, ఉపాధ్యాక్షుడు భూపతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, సహాయ కార్యదర్శి మారం వెంకటేశ్వర రావు, సంయుక్త బూర్ల మధుసుధన్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోలా రాధాకృష్ణ, పాల్వాయి రవీందర్, మిర్యాల సంపత్, జటంగి రవి, అడిట్ కమిటీ మట్టపల్లి రాధాకృష్ణ, ఓరుగంటి సూర్యానారాయణ, శ్రీపాద భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో త్రిముఖ పోరు తప్పదా...?

- బిఆర్ఎస్ అభివృద్ధి మంత్రం ఫలించేనా
- కాంగ్రెస్‌కు సానుభూతి కలిసొచ్చేనా ...?
- బిజెపి నుంచి వివేక్ వెంకటస్వామి బరిలో నిలిస్తే ఫలితాలపై ప్రభావం



వెల్గటూర్, ఆగస్టు 27. (మనం న్యూస్): ఈ సారి జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో త్రిముఖ పోటీ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్థానం నుంచి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఎలాగైనా విజయం సాధించాలని కాంగ్రెస్, బిజెపిలు తీవ్ర యత్నాలు సాగిస్తున్నాయి. మేడారం, ధర్మపురి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఏకధాటిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడవసారి కూడా గెలిచి ఓటమి ఎరుగని నేతగా చరిత్రలో నిలవాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉవ్విళ్లూరుతున్నారు. గతంలో తను నమ్ముకున్న పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం చివరి దశలో అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలవడం తో అత్తెసరు ఓట్లతో మంత్రి విజయం సాధించారు.సౌమ్యుడు గా పేరున్న మంత్రి ఎవరిని నొప్పించకుండా గతాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త గా నిత్యం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల మధ్యకే నేరుగా వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు లో అర్హులకు చేరేలా ప్రయత్నాలూ చేస్తున్నారు. మంత్రి గా ప్రభుత్వం నుండి నియోజక వర్గానికి సిఎం రిలీఫ్ ఫండ్ లు రాష్ట్రం లోనే అత్యధికంగా అందజేయడం అభివృద్ధి, సంక్షేమానికి మౌలిక సదుపాయాల కల్పన కు, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా, కుల సం ఘాలకు ప్రాధాన్యం ఇవ్వడం తో అన్ని వర్గాల తో ప్రత్యక్షం గా సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకొని ఓటు బ్యాంకు గా మార్చుకుంటున్నారు.ఒక వైపు పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ మరో వైపు నిత్యం ప్రజల్లో ఉంటూ గెలుపుపై ధీమా తో మంత్రి ధీమా గా ఉన్నారు.

కాంగ్రెస్ కు సానుభూతి కలిసొచ్చేనా

ధర్మపురి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వరుసగా ఓటమి చవి చూడడంతో తన అదృష్టాన్ని మరో సారి పరీక్షించుకా నున్నారు. గత ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికారులు గోల్ మాల్ చేశారనే అభియోగంతో కోర్టులో ఇప్పటికీ కేసు విచారణ జరుగుతోంది. చివరి నిమిషంలో తక్కువ ఓట్ల తో విజయం చేజారిపోవడం, వరుస ఓటమి లతో తనపై ప్రజల్లో సానుభూతి ఉందని దానిని ఓట్ల రూపంలో మార్చుకోవడం కోసం నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజల్లో ఉంటూ నిత్యం సమస్యల పై పోరాటం చేస్తూ గెలుపే ధ్యేయంగా తన రాజకీయ గురువు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మార్గ నిర్దేశనం లో నియోజక వర్గాన్నిచు ట్టేస్తున్నారు.

వివేక్ వెంకటస్వామి బరిలో దిగితే

గతంలో బీజేపీ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకపోవడం అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారనే అరోపణలతో ఈ సారి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి బరిలో నిలిచే అవకాశం ఉందని పార్టీ నాయకులు చెబుతున్నారు. అదే జరిగితే తనకు రాజకీయం గా దెబ్బ కొట్టిన తన ప్రత్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికల వేళ పోటీలో ఉంటే విజయావకాశాలు ఎలా ఉంటాయనే దానిపై తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం.ఇప్పుడున్న బిజేపి పార్టీ ఓటు బ్యాంకు ఎంత వరకు ఉంది,గతంలో ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు తో ఓట్లు సాధించవచ్చా, అధికార పార్టీ కి దీటుగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు గా మల్లించుకుంటుందా అనేది వేచి చూడాలి.ఏది ఏమైనా అధికార పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండడమే కాకుండా,నిత్యం మంత్రి ప్రజల్లో ఉంటూ అభివృద్ధి సంక్షేమ బాట పడుతున్నారు.పార్టీ క్యాడర్ క్షేత్ర స్థాయిలో ప్రతి పక్ష పార్టీలతో సోషల్ మీడియాలో దీటు గా ఎదుర్కుంటూ ప్రతిపక్ష నేత లను పార్టీలో చేర్చుకుంటూ పార్టీని మరింత బలోపేతం చెస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో సారి మంత్రి గెలుపు తనదే అని ధీమా గా ఉన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాను భూతి, క్షేత్ర స్థాయిలో బలమైన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తో పాటు, ఇథనాల్ ఫ్యాక్టరీ అంశం, నియో జక వర్గ నీటి తరలింపు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు భూ కబ్జాలు, అవినీతి అంశాలు తమకి కలసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజాభిప్రాయం ఎప్పుడూ ఏలా ఉంటుందో ప్రజలు చివరికి ఎవరికి పట్టం కడతారనేది వేచి చూడాల్సిందే.

కరీంనగర్ బరిలో పురుమల్ల శ్రీనివాస్

- బిఆర్ఎస్ రెబల్ గా పోటీకి సై
- కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు..?
- బిజెపి తరపున పోటీకి సిద్ధం
- సామాజిక వర్గం, అనుచరుల మద్దతుతో విజయంపై ధీమా

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 27, (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో నిలిచేందుకు బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతోన్న ఆయన ఖచ్చితంగా ఈ ఎన్నికల బరిలో నిలిచి తన సత్తా ఏంటో నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న మున్నూరుకాపుకు చెందిన శ్రీనివాస్ ఆ సామాజిక వర్గ ప్రజల బలంతో పాటు, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టుకలిగి ఉన్నారు. ఇదే గాకుండా ఆయన సతీమణి లలిత ప్రస్తుతం జడ్పీటిసి సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. దీంతో పాటుగా కరీంనగర్ ప్రాంతంలో దాదాపు నలభై శాతానికి పైగా ఉన్న మైనార్టీ ఓటర్లలో అత్యధిక శాతం ఓట్లు తనకే లభిస్తాయన్న ధీమా ఆయన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధిస్తానన్న నమ్మకంతో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. తాను ఎలాగైనా ఎన్నికల బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ టికెటు కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం. శ్రీనివాస్ అనుచరుల ద్వారా కాంగ్రెస్ పార్టీ టికెటు కోసం గాంధీ భవన్‌లో దరఖాస్తు సమర్పించినట్లు తెలిసింది. ఆ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం రాని పక్షంలో బిజెపి నుంచైనా బరిలో దిగేందుకు కమలం పార్టీ నేతలతో టచ్ లో ఉన్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. రెండు పార్టీల టికెట్లు రానిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలువనున్నట్లు తెలిసింది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు విజయం సాధించి, నాలుగో సారి బరిలో దిగనున్న మంత్రి గంగుల కమలాకర్‌ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసుకుని ఎన్నికల బరిలో నిలువనున్నట్లు శ్రీనివాస్ అభిమానుల ద్వారా తెలిసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఇటీవల చోటుచేసుకుంటోన్న పలు పరిణామాలే ప్రచారాస్త్రంగా పురుమల్ల ఎన్నికల బరిలో ముందుకు సాగనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్‌తో పాటు, స్థానికంగా మంత్రికి వ్యతిరేకంగా ఉన్న వర్గాలకు చెందిన నేతలను శ్రీనివాస్ ఇప్పటికే సంప్రదించినట్లు తెలిసింది. దీంతో పాటుగా మున్నూరుకాపు సామాజిక వర్గ నాయకులతోనూ ఆయన చర్చలు సాగించినట్లు సమాచారం. నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లున్న కరీంనగర్ నగర పరిధిలోని పలు సామాజిక వర్గాల నాయకులు, ముఖ్య కార్యకర్తలతోనూ ఆయన సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఎన్నికల బరిలో నిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆయా వర్గాల మద్దతునిచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎలాగైనా పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని ఆయన అనుచరవర్గం ద్వారా తెలిసింది. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం నుంచి అటు మంత్రి కమలాకర్ పోటీ చేస్తుండగా, ఇటు శ్రీనివాస్ బరిలో నిలిస్తే ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఉత్సాహాన్ని నింపిన బిఆర్ఎస్ యువగర్జన

శంకరపట్నం, ఆగస్టు 27, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ యువ గర్జన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. తాడికల్ గ్రామం నుండి యువ నాయకులు ర్యాలీ నిర్వహించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బైక్ పై ఎక్కించుకొని తాడికల్ నుండి కేశపట్నం జాతీయ రహదారి దగ్గర అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఉత్సాహం నింపారు. ముందుగా కేశవపట్నంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వారు, అనంతరం యువ గర్జన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉవ్వెత్తున ఉద్యమాన్ని నడిపించిన కెసిఆర్ సారధ్యంలో నేడు తెలంగాణ సాధించుకొని 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నామన్నారు. ఆసరా, వితంతు పింఛన్, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 33 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాకముందు రైతుల ఆత్మహత్యలు ఎక్కువ జరిగేవని తెలంగాణ వచ్చిన తర్వాత ఏ ఒక్క రైతు చనిపోయిన దాఖలు లేవన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం నీరుగార్చినా, కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను మూడో సారి గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఈ యువగర్జన తనకు విజయోత్సవ ర్యాలీగా ఉందన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు రెండుసార్లు గెలుపు నందించిన నియోజకవర్గం ఆడపడుచులకు, యువతకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటానని, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమ్మంతల సరోజన, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజరాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చొడుమల్ల వీరస్వామి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, సర్పంచుల పురం మండల అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, ఎంపిటిసిలపురం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అలి ముద్దీన్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్డీఎఫ్ నిధులతో గ్రామాలు అభివృద్ధి బాట

- మంత్రి కొప్పుల

వెల్గటూర్, ఆగస్టు 27 (మనం న్యూస్): ఎస్డీఎఫ్ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి 12.42 కోట్ల రూపాయల ప్రత్యేక ఎస్డీఎఫ్ నిధులు మంజూరు కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలానికి 3 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో ఓపెన్ జిమ్ లు, బోర్ వెల్, కుల సంఘ భవనాల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, దళిత కాలనీల లో మౌళిక సదుపాయాల కల్పన కు పెద్ద పీట వేస్తామని తెలిపారు. ఎస్డిఎఫ్ నిధుల మంజూరు తో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికలు రాగానే ప్రభుత్వానికి ప్రజలపై ప్రేమ మొదలైంది

- కులాల వారీగా అక్కున చేర్చుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు
- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి

కరీంనగర్, ఆగస్టు 27, (మనం న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొనగానే రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక వర్గాల వారిగా ప్రేమ మొదలైందని, ఆయా కులాల వారిని అక్కున చేర్చుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తు వేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తోందని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమీపించగానే వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం వెనక ఓటు బ్యాంకు రాజకీయాలే కనిపిస్తున్నాయి తప్ప, రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధత, చిత్తశుద్ధి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి రెడ్డి, వైశ్య సామాజిక వర్గాల కార్పొరేషన్ లు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉన్నప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం పలుమార్లు సానుకూలత వ్యక్తం చేసి కూడా ఆచరణలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆయా సామాజిక వర్గాలపై నిజంగా ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే రెండు కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించే వారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో వాటి ఊసు ఎత్తకుండా ఇప్పుడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. తాజాగా వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుకు క్యాబినెట్ హోదాలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమించిన ప్రభుత్వానికి వైశ్య, రెడ్డి కార్పొరేషన్ విషయంలో మీనమేషాలు ఎందుకు లెక్కిస్తోందో ఆయా సామాజిక వర్గాల ప్రజలకు జవాబు చెప్పాలని జోజిరెడ్డి సవాల్ విసిరారు. వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లను ఏర్పాటు చేయడంతో పాటు 2వేల500 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

అలరించిన పూర్వ విద్యార్థుల కలయిక

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 27, మనం న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్ గ్రూపు 1996- 98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక మధువాణి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోటచేరి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. చదువుకున్నప్పటి జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకొని స్నేహపూర్వకంగా నడుచుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులు ఎస్ మనోహరాచారి, శంకర్ రావు తదితరులను జ్ఞాపికలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కీర్తిశేషులైన అధ్యాపకులకు, మృతి చెందిన తోటి విద్యార్థులకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోరే కుమార్, రామగిరి సంపత్, కే రఘుపతి, ఎం శివ, బుచ్చయ్య, బొడిగ తిరుపతి, జి చందు, ప్రముఖ గాయని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిని తేలు విజయ, మంజుల, గుర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి
- అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పౌష్టికాహార దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 27. (మనం న్యూస్): విద్యార్థులకు చిన్ననాటి నుండే పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, వాటిలో ఉన్న పోషక గుణాల గురించి తప్పనిసరిగా తెలియజేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పౌష్టికాహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల శరీర భాగాలు చక్కగా ఉంటాయని, ఏ రోగాన భారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనిరోజువారిగా కనీస మోతాదులో ఆహారాన్ని తీసుకోవడం శ్రేయస్కరమన్నారు. పలు అగ్రదేశాల్లో చాలా మంది ఆహార నియమనియమాలు కఠినంగా పాటిస్తారని, మన భారతదేశంలో నేటికి చాలా మందికి అవగాహన లేదన్నారు. కావున ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటూ ధృడంగా ఉండాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చదరంగం క్రీడను పాఠ్యంశాల్లో చేర్చాలి

- అదనపు కలెక్టర్ రాహుల్

మంచిర్యాల, ఆగస్టు 27, (మనం న్యూస్) : చదరంగం క్రీడను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదనపు కలెక్టర్ రాహుల్ సూచించారు. ఆదివారం స్థానిక గౌతమి నగర్‌లోని ట్రినిటి హై స్కూల్ లో తెలంగాణ, మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో అర్జున చెస్ అకాడమీ నిర్వహిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చెస్ క్రీడను హై స్కూల్ లెవల్లో పాఠ్యాంశాంగా చేర్చి పిల్లలను మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దాలని కోరారు. చదరంగం పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకుని నేర్చుకుని ప్రతిభ కనపర్చాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మంచిర్యాలలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆసిఫాబాద్, బెల్లంపల్లి, తాండూర్, కాగజ్‌నగర్, రెబ్బన, మందమర్రి, రామకృష్ణ పూర్, మంచిర్యాల, చెన్నూర్, లక్సెట్టిపేట్, శ్రీరాంపూర్ తదితరుల ఏరియాల పాఠశాలలకు చెందిన 7, 9, 11, 13, 15 ఏళ్ల లోపు విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొని ప్రతిభను చూపారు.ఈ కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండంట్ సిరాజ్ ఉర్ రహమాన్, రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షులు , ఉమ్మడి జిల్లా చైర్మన్ ఈగ కనకయ్య, ఎఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట సుధాకర్, కె.రవీందర్, కొమురం భీమ్ జిల్లా చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.గోపాలకృష్ణ, ట్రినిటి కూరపాటి శ్రీనివాస్, మిమ్స్ కుమార్, ఎం.ఎం. లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎఎస్ఎఫ్ రవీందర్, పిఇటి రేణుక తదితరులు పాల్గొన్నారు.

కురుమ విద్యార్థి హాస్టల్ ప్రారంభం

కొత్తపల్లి, ఆగస్టు 26 (మనం న్యూస్) ఃకరీంనగర్ జిల్లా కురుమ సంఘం విద్యార్థి హాస్టల్ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ యూత్ అధ్యక్షులు కర్రె అనిల్, కర్రె ప్రవీణ్ కుమార్, కొత్తపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు కించ లక్ష్మీపతి, కురుమ సంఘం ప్రెసిడెంట్ పెద్ది బీరయ్య, చిట్కూరు శ్రీనివాస్, తొంటి కుమార్, కించ చంద్రమౌళి కుకట్ల కుమార్ మేకల పోచమల్లు , శవాల మల్లేషం, పట్టణ కురుమ మహిళా కమిటీ, కురుమ యువత, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా తలసేమియా మెగా రక్తదాన శిబిరం

- రక్తదానం అందించిన 100 మంది దాతలు.
- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయం
- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ,ఆగష్టు 27, మనం న్యూస్: రక్తదానం ప్రాణదానంతో సమానంగా భావించి కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ జన్మదినం సందర్భంగా కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు ఫ్రూట్స్ బ్రెడ్లు పంపిణీ చేశారు. మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి రక్తం దానం చేసేందుకు యువత కదంతొక్కారు.యువత గుంపులు గుంపులుగావచ్చి రక్త దానాలు చేసి ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కు వన్నె తెచ్చారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన,మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన రక్తదాన శిబిర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం చేసే ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి మంచి కార్యక్రమానికి కదలి వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ సమాజాన్ని చైతన్య పరచడమే కాక సమాజసేవలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతూ చికిత్సకు రక్తం అందక ఎంతోమంది కన్నుమూస్తున్నారని వారిని ఆదుకునేందుకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ చేపట్టిన రక్తదాన శిబిరం మహోన్నతమైనది అన్నారు. కోదాడ జర్నలిస్టులను ఏకతాటిపై నడిపిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుతూ సమాజ శ్రేయస్సు కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న అంజన్ గౌడ్ ను వారు అభినందించారు. కత్తిమీద సాము వంటి జర్నలిజం ఎంచుకొని కుటుంబ జీవితాలను త్యాగం చేస్తూ ఎందరో జర్నలిస్టులు అక్రమాలను అవినీతిని వెలుగులోకి తెచ్చి అరికట్టడంతో పాటు ఎంతోమంది ప్రజల కష్టసుఖాలను సమాజానికి తెలియచేస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ సందర్భంగా సిటీ హాస్పటల్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో అంజన్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పి ప్రకాష్,టిడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఒజ్జా వీరయ్య, హరి కిషన్,కొత్తపల్లి సురేష్,సోంపంగు గణేష్,వంగవీటి శ్రీనివాస రావు, పూర్ణచంద్రరావు, వెంకట్ నారాయణ, పిడమర్తి గాంధి, మతంగి సురేష్, కోట రాంబాబు, సైదులు, నాగరాజు, సురేష్, శ్రీకాంత్, గోపాల్, నజీర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- లైసెన్స్ బండి కాగితాలు లేకుండా బండి నడిపితే కేసు నమోదు
- ఎస్ఐ బానోత్ వెంకన్న

గార్ల, ఆగస్టు 27, (మనం న్యూస్): యువత మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని ఆదివారంనాడు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న అన్నారు. యువత సారా, గంజాయి, మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని యువత తమ భవిష్యత్తును కుంటుం బాన్ని దృష్టిలో పెట్టుకొని మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు మైనర్లకు బైక్ లు ఇవ్వొద్దని బండి కాగితాలు లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపితే బండి సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని మద్యం తాగి వాహనాలు నడపి ప్రాణాల మీదకు తెచ్చకోవద్దని హెచ్చరించారు. వచ్చే నెలలో వినాయక చవితి ఉన్నందున నిర్వహకులు పది రోజుల ముందగానే పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకన్న కోరారు.

సేవా కార్యక్రమాలలో ఆర్ఎస్పీటి ముందంజ

తొర్రూర్, ఆగస్టు 27 (మనం న్యూస్): పేద రెడ్డి రైతులను గుర్తించి వారికి తగిన విధాలుగా సేవా కార్యక్రమాలు అందించడంలో రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ (ఆర్ఎస్పిటి) ఎల్లప్పుడూ ముందుంటుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి తెలిపారు. సంగం అర్ధవార్షిక సమావేశాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1,50,000 విలువ చేసే తార్పాలిన్లను వందమంది పేద రెడ్డి రైతులకు ఉచితంగా అందించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పేద రెడ్డి మహిళలకు కుట్టు మిషన్లు, పేద రెడ్డి రైతులకు చేతిపంపులు, టార్పాలిన్లు పేద రెడ్డి కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారికి ఆర్థిక సహాయాలు సంఘం తరపున అందజేసి ఆదుకున్నమన్నారు. సంఘం అభివృద్ధికి సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. ప్రభుత్వము రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డిలను ఆదుకోవాలని, రాజకీయం విద్య ఉద్యోగాలలో సముచిత స్థానం కల్పించాలన్నారు.

సంఘం అధ్యక్షుడు బ్రహ్మానం ద రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్పిటి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. దానికి సభ్యుల సహకారం మరువలేనిదని భవిష్యత్తులో మరి న్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి, కోశాధికారి కొండం నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి తోపాటు సంఘం ప్రతినిధులు మిరియాల సతీష్ రెడ్డి ఉపేం దర్ రెడ్డి అచ్చిరెడ్డి వెంకటరెడ్డి, అనంతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో రాష్ట్రవ్యాప్తంగా హర్షం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నకిరేకల్, ఆగస్టు 27, (మనం న్యూస్): కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. నకిరేకల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొండేటి మల్లయ్య మాట్లాడుతూ చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జన సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలను సాకారం నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడంపై నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, ఉద్యోగాలు సాధించాలనే తపనతో అప్పులు చేసి కోచింగ్‌లకు పోయి ఉద్యోగాలు రాక నిరుద్యోగుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన చెందారు.డిక్లరేషన్ లో భాగంగా ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కేటాయించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అమలు చేసి నిరుద్యోగ యవత అభ్యున్నతికి తోడ్పాటునందించబోతున్నామని చెప్పారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్టీ, ఎస్సీలకు చెందిన ప్రతి కుటుంబానికి రూ.12లక్షలు చేస్తూ, దళిత వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడం గొప్పవిషయమని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మీ పేరుతో మరో మోసానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపిందని, ఆ పథకం అధికార పార్టీ నాయకులకే బంధువు అయ్యిందని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఈ వర్గాలకు న్యాయం జరగాలనే కాంగ్రెస్ పార్టీ దృఢ నిశ్చయంతో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రజల ముందుకు తీసుకువచ్చిన విషయంపై ప్రజలు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జటంగి వెంకట నర్సయ్య, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, మాజీ ఎంపిటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ అధ్యక్షుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు జమీరుద్దీన్, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, శంకర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, కడపర్తి గ్రామ శాఖ తొడుసు సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు కొండ అంజమ్మ, పట్టణ అధ్యక్షురాలు సురిగి జ్యోతి, యాత్ నాయకులు ఆవుల వేణు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాల మోడల్ స్కూల్‌లను నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్

అడవిదేవులపల్లి, ఆగష్టు 27, (మనం న్యూస్): అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాల మోడల్ స్కూల్ లను నిర్మించాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అడవి దేవులపల్లి మండల మహాసభను స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చప్పిడి శ్రవణ్ ఎగరవేసి మహాసభ నిర్వహించి నారు . ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు మండలంలో ఎస్టి ఎస్సి పేద విద్యార్థులు అత్యధికంగా ఉన్న ప్రభుత్వ ఇప్పటివరకు గురుకుల పాఠశాల కానీ మోడల్ స్కూల్ గాని ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను ఇప్పటి వరకు సొంత భవనం ప్రారంభించకపోవడం వల్ల పేద విద్యార్థుల అనేక ఇబ్బందులు పడుతున్నారు కానీ ప్రభుత్వం గానీ ప్రభుత్వ విద్యా అధికారులు గాని పట్టించుకోవడం లేదన్నారు మండలంలో ఉన్న మొలకచెర్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రదీప్ అనే టీచర్ నీ పెద్దవుర మండల కేంద్రానికి అక్రమ డిప్యూటే షన్ చేయడం వల్ల విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు కావున తక్షణమే ఆ టీచర్ ను తిరిగి యధావిధి స్థానాన్ని కల్పించి పేద విద్యార్థులకు న్యాయం చేయగలరని కోరారు అనంతరం మండల నూతన కమిటీని 11 మందితో ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రవణ్,చంటిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, శివమణి, రవి, ఆనంద్, వాసు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినగడ్డకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

- వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు

వేములవాడ టౌన్, ఆగస్ట్ 27, (మనం న్యూస్): పుట్టినగడ్డకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని, వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని 25వ వార్డులో కౌన్సిలర్ గూడూరి లక్ష్మి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి లక్ష్మీ నరసింహరావు హాజరై, వార్డు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు కొలువై ఉన్న వేములవాడ పట్టణంలోని 25వ వార్డులో ఎన్నికల శంఖారావం పూరించడం శుభసూచకమన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అనివార్య కారణాల వల్ల సీఎం కేసీఆర్ టిక్కెట్ తనకు కేటాయించడం జరిగిందని, ఇప్పటికే రమేష్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వస్తున్న తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను, ప్రజల అవసరాలను కేవలం 10ఏండ్లలో తీర్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి, చెప్పనివి చేయడంతో పాటు రాష్ట్రంలో కాళేశ్వరం జలాలు, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలు, వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు, ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని అన్నారు. చెప్పింది నూటికి నూరు పాళ్లు చేసే సత్తా, శక్తి ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని, అందుకే సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తాను ఇప్పటికే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని, గత 20 ఏళ్ల కాలంలో వేలాది మెడికల్ క్యాంప్ లు పెట్టి సేవ కార్యక్రమాలు చేస్తున్నానని, దేవుడు ఇచ్చిన ఆశీర్వాదం, దీవెనలతోనే ఇవ్వన్నీ చేసే భాగ్యం కలిగిందని, ఈ నేపథ్యంలోనే తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలందరు సహకరించి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొనేందుకు 25వ వార్డుకు చేరుకున్న చల్మెడకు వార్డ్ ప్రజలు, మహిళలు, నాయకులు, ప్రజాప్రతినిధులు డప్పు చప్పుళ్ళు, టపాసుల మోతలు, మహిళల మంగళహారతుల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో వార్డ్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మహిళల ఆహ్వానాన్ని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్న చల్మెడ మాట్లాడుతూ కనివీని ఎరుగని రీతిలో మంగళ హారతులతో, డప్పు చప్పుల మధ్య తనకు ఘన స్వాగతం పలికిన 25వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీమధులతో పాటు ఇక్కడి ప్రజలను, నాయకులను, ప్రజాప్రతినిధులను ముఖ్యంగా వార్డులోని ఆడపడుచులను తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో భావన రుషి సేవా సంఘం అధ్యక్షులు కొక్కుల వేణు, గౌరవ అధ్యక్షులు వేముల భాస్కర్, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, రుద్రంగి జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాడిశెట్టి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్డిఓ రాజారెడ్డి

జమ్మికుంట, ఆగస్టు 27 , (మనం న్యూస్) : 18 ఏళ్ల వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఆర్డిఓ రాజారెడ్డి సూచించారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం, మండలంలోని శాయంపేట, నాగంపేట గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు, వేరే ప్రాంతాలకు మారిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు దొర్లితే సవరణలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రజని రెడ్డి, ఆర్ఐ సంతోష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం ఆధ్వర్యంలో నల్గొండలో పాదయాత్ర

నల్గొండ, ఆగస్టు 27, (మనం న్యూస్) పఘర్ ఘర్ మజ్లిస్ పేరుతో ప్రతి ఆదివారం నల్లగొండలో తాము చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుందని ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రజియుద్దీన్ తెలిపారు. నేడు 29 వార్డులో ఇంటింటికి పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. వార్డ్‌లో ప్రధానంగా 500 మిస్ మేర అనదింగ ప్రవిహిస్తున్న నాల పూర్తిగా పాడుబాడ్డ గా దాన్ని నిర్మాణం తక్షణమే అవసరమని గుర్తించారు, ఇంకా భారత్ స్కూల్ నుండి బషీర్ బేజ్ వరకు రోడ్డు నిర్మాణం, మిషన్ కాకతీయ నల్ల కనెక్టివిటీ ఔఖి గుట్టతో అవసరం ఉన్నట్టుగా గుర్తించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గౌస్ మొహమ్మద్, ముదస్సిర్ మోసిన్, మొహమ్మద్ సిరాజుద్దీన్, నదీమ్, ముదాసర్ మోహ్సినీన్ , సోహైల్,వసీం , జావేద్, అష్ఫ, ఫాయ్యా భాయ్, షోయబ్,పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కోదాడ,ఆగష్టు 27, మనం న్యూస్: టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అనంతరం రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా మరికంటి లక్ష్మణ్ మాట్లాడుతూ కారంగుల అంజన్ గౌడ్‌కు ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి ఇలాంటి పుట్టినరోజులు మ రెన్నో జరుపుకోవాలని దినదినంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు, నియోజకవర్గ అధ్యక్షులు వంగవీ టి శ్రీనివాసరావు, కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ నరసింహా, డాక్టర్ సురేష్, డాక్టర్ పార్థసారథి, యూనియన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్,కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్ తంగేళ్లపల్లి లక్ష్మణ్ కుడుముల సైదులు, చలిగంటి మురళి, నందిపాటి వెంకన్న,నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కుర్ర రామారావు, పిడమర్తి గాంధీ, నుకపొంగు గోపాల్, లావుడియా రమేష్, బండి శ్రీనివాసరావు,మాతంగి సైదులు,జూలూరి బసవయ్య, కొండ సైదులు, చెరుకుపల్లి శ్రీకాంత్, బాలే బోయిన ఉపేందర్, శ్రీహరి, నజీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ

కోదాడ, ఆగష్టు 27 మనం న్యూస్ :మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా నాభిశిల, గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం మన తెలంగాణ సాంప్రదాయమని గ్రామాన్ని గ్రామ ప్రజలను పశు పక్షాదులను చల్లగా కాపాడి గ్రామా నికి అండగా నిలిచే గ్రామదేవతలకు పూజలు నిర్వహించుకోవడం ఆచారమని ఆ ఆచార వ్యవహారాలకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని సీఎం కేసీఆర్ పాలనలో,ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాల్లో ఉండాలని ఆ గ్రామదేవతలను ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెదకాపు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

బీబీనగర్, ఆగష్టు 27, (మనం న్యూస్) : మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి బాలచందర్, పాండాల బాల్ శెట్టిలు ఆదివారం ఎంపీపీ యర్కల సుదాకర్ గౌడ్, సర్పంచ్ బొర్ర సంతోషారమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, దేవస్థాన కమిటీ చైర్మన్ కోట్ల పెంటేష్, వార్డు సభ్యులు యర్కల సత్యనారాయణ, రంగోల్ల మంజుల జంగయ్య, దేవస్థాన కమిటీ డైరెక్టర్ బండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిదాలు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

- ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 27, (మనం బ్యూరో): జిల్లాలో ఎలాంటి తప్పిదాలు లేని, సరైన తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ స్థానిక జిల్లా అటవీ అధికారి, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేంద్రంలో తన ఓటు ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫారాలు స్వీకరించింది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి

తెలుసుకున్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే సానిటేషన్ వాహనాల ద్వారా స్పేషల్ క్యాంపేయిన్ డేను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓలు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్ట్రోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ, ఎన్నికల డిటి సంపత్, అధికారులు తదితరులు వున్నారు.

వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

వసతి గృహ విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నయాబజార్ బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలను వసతి, మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో గదులు పరిశీలించారు. ఎన్ని టాయిలెట్ బ్లాకులు ఉన్నవి పరిశీలించి, పిల్లలకు సరిపోవునంతగా లేవని, టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నది, ట్యూటర్, పిల్లల చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ తరగతులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని, ఆవరణలో నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సహాయ బిసి సంక్షేమ అధికారి ఈదయ్య, వసతిగృహం సంక్షేమ అధికారి వెంకటేశ్వర రావు, అధికారులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆపరేటర్ మృతి

- విధులు నిర్వహిస్తూ ఉండగానే ..

పినపాక, ఆగష్టు 27. (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేష నులో విద్యుత్ శాఖతో ఆపరేటర్ మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మండలానికి చెంది న,కోత్తపల్లి రమేష్ ఏడూళ్ళ బయ్యారం, విద్యుత్ సబ్ స్టేషనులో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సబ్ స్టేషను లోనియార్డ్‌లో, ఫీడర్ అన్ చేస్తుండ గా,ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో,షాక్ గురయ్యాడు.వెంటనే గమనించిన విద్యుత్ సిబ్బంది పినపాక ప్రభుత్వ అసుపత్రికి వైద్యం కోసం తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెరగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా అసుపత్రికి తీసుకువెళ్ళామని తెలిపారు. వెంటనే ప్రైవేటు వాహనంలో తీసుకు వెళ్ళారు.వైద్య పరీక్షలు నిర్వహించిన ఏరియా అసుపత్రి వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన జెసి రాంబాబు

దమ్మపేట, ఆగష్టు 27. (మనం న్యూస్): దమ్మపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను జెసి రాంబాబు తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో జెసి రాంబాబు పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ ముసాయిద్దీన్ తో కలిసి తనిఖీ నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద వర్షం వచ్చిన నీళ్లు లేకుండా నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే డెత్ ఓట్లు తొలగించాలని 70 80 సంవత్సరాలు దాటిన వాళ్లు ఓట్లు ఎన్ని ఉన్నాయని వివరాలుఅడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎవర్నైనా ఓటు లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్ డిప్యూటీ తాసిల్దార్ భావన ఎంఈఓ కిసరి లక్ష్మి బి ఎల్ఓ శాంతి దేవి తదితరులు పాల్గొన్నారు.

జమలాపురం పుణ్యక్షేత్రంలో రెండో రోజు ఘనంగా పవిత్రోత్సవం

ఎర్రుపాలెం, ఆగస్ట్ 27 (మనం న్యూస్): ఎరుపాలెం మండలం జమలాపురం పుణ్యక్షేత్రం నందు పవిత్రోత్సవాలు రెండో రోజైనా ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి యాగశాల నందు పవిత్ర మాలలకు ధాన్యాదివాసము, పుష్పాదివాసము వంటి వైదికక్రియలతో పాటు పూజలు అందుకున్న పవిత్ర మాలలను స్వామివారి ఆలయంలోని మూలవరులకు ఉత్సవమూర్తులకు మరియు అన్ని ఉప ఆలయములలోని మూలవర్లకు పవిత్ర మాలల ధారణ చేశారు.అనంతరం యాగశాల నందు పురుష సూక్తహోమం, రుద్రహోమము, నవగ్రహ హోమము మరియు వాస్తు హోమము నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి , మాజీ ధర్మకర్త వెంకట జయదేవ శర్మ, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, వేద పండితులు రామదాసు విజయ కృష్ణ, అనంతశయన చారి, వసంత కుమార్ శర్మ, సాయి అభిలాష్, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కె. విజయ కుమారి అర్చకులు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

కారేపల్లి రూరల్, ఆగస్టు 27, (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. ప్రత్యేక ఓటు నమోదు క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో 57వ పోలింగ్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు కలిగి ఓటు నమోదు చేసుకోని వారందరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వంకాయలు సురేష్ కుమార్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, గిర్థావర్ ఇస్లావత్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

- 525 మందికి వైద్య పరీక్షలు

నేలకొండపల్లి, ఆగష్టు 27, (మనం న్యూస్) : గత రెండు రోజులుగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ, సిపిఎం మండల కమిటీ, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం, వాసవి క్లబ్, సత్యసాయి సేవా సంఘం, గ్రామ పెద్దల సహకారంతో బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే ఆదివారం నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన ముందస్తు నిర్ధారణ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ వైద్య శిబిరానికి మొదటి రోజు శనివారం 210 మంది, రెండవ రోజు 215 మంది ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుధాకర్ కుమార్, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శ్రావణ్ కుమారి, డాక్టర్ సులోచనలు రోగులను పరీక్షించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహణ పట్ల అక్కడకు హాజరైన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల సరైన అవగాహన లేకపోవడంతో సకాలంలో ముందస్తు వైద్య చికిత్సలు అందక ఎంతో మంది ప్రజలు మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ ముదిరి పరిస్థితి విషమించిన అనంతరం కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు భరించలేక అనేక మంది రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముందస్తు అవగాహన, వ్యాధి నిర్ధారణ ద్వారా వైద్య ఖర్చు

లు తగ్గించుకోవడంతో పాటు జీవిత కాలాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్య శిబిరానికి మండల పీహెచ్ వైద్యులు, సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సహకారాన్ని అందించారు. ఈ వైద్య శిబిరంలో మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, వల్లంచెట్ల భాస్కరరావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎలమద్ది లెనిన్, కోశాధికారి తెలగొర్ల చిన్న వీరస్వామి, భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం అధ్యక్షులు సాదు రాధాకృష్ణమూర్తి, వడ్డే నాగేశ్వరరావు, భాగం కిషన్ రావు తదితరులు తమ సహాయ సహకారాలను అందించారు.

సమాజం కోసం పని చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తులు ధన్యులు

- పివి శ్రీనివాస్ సంస్మరణ సభలో వక్తలు

భద్రాచలం, ఆగస్టు 27, (మనం న్యూస్) : సమాజం కోసం పని చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తుల జన్మలే ధన్యమైనవని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ వారి సమస్యలకు విరుగుడులను కనిపెట్టడమే సామాజిక కార్యకర్తలు చేయవలసిన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. భద్రాచలంలో ఆదివారం కేకే ఫంక్షన్ హాల్లో జరిగిన జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని జూలూరు ప్రసంగించారు.అట్టడుగు వర్గాలకు చెందిన పీవి శ్రీనివాస్ అంచలంచలుగా ఎదిగి నవ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. శ్రీనివాస్ సమాజం కోసం పని చేసారు.తన జీవితాంతం కష్ట జీవుల పక్షాన నిలిచాడని జూలూరు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వేణుమాధవ్ మాట్లాడుతూ ప్రజాసాహిత్యాన్ని ముద్రించటంలో, ప్రజల వద్దకు చేరువ చేయటంలో పీవీ శ్రీనివాస్ కృషి మరువలేనిదని అన్నారు.ఈ సభలో టి. జగన్ మోహన్ జర్నలిస్టు,

కోయ చంద్రమోహన్ తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి, ప్రొఫెసర్ నారా కిషోర్,బి. రాజు యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి, జర్నలిస్ట్ వై. జి. రాంబాబు,యం.బాలకాశి సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, సింగు నరసింహారావు సి.పి.ఐ. సీనియర్ నాయకులు, నవతెలంగాణ ఖమ్మం మేనేజర్ జావెద్, అడ్వకేట్ చైతన్య, భద్రాచలం మాజీ జడ్పీటీసీ శరత్, శ్రీనివాస్ సతీమణి స్వర్ణ జ్యోతి, వారి మిత్రులు రమేష్, సింగు మురళి, గిరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- దివ్యాంగులతో సహపంక్తి భోజనం

కల్లూరు టౌన్, ఆగస్ట్ 27, (మనం న్యూస్): దివ్యాంగులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. కల్లూరు మండలానికి చెందిన 1186 మంది దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3016/- రూపాయల నుంచి 4016/- రూపాయల పెంచిన పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడ దివ్యాంగుల పెన్షన్ రూ,, 4016/- రూపాయలు పెంచాలనే ఆలోచన చేయలేదన్నారు. కెసిఆర్ ఏ సంక్షేమ కార్యక్రమం పథకాలు అమలు చేసినా రాజకీయ కోణంతో ఆలోచన చేయలేదు, పార్టీలు చూడలేదు, పేదరికమే గీటు రాయిగా పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని సంవత్సరాలు పరిపాలించినా 200 రూపాయిలు కంటే ఎక్కువ పెంచాలి అనే ఆలోచన రాలేదు, చేయలేదన్నారు. భారతదేశంలో కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో కూడా పింఛన్ 600/- రూపాయలు కంటే ఎక్కువ ఇవ్వటం చేత కాలేదు కానీ, తెలంగాణ లో మాత్రం పింఛన్ 4000/- ఇస్తాము అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. దివ్యాంగుల సోదరి సోదరులకు గృహలక్ష్మి పథకంలో కూడా ముందు మీకే ప్రాధాన్యత కల్పించాలని, మీకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. పెళ్లిళ్ళు చేసుకునే నిరుపేదలకు రూ,, 1,00,116/- లక్షా నోట పదహారు రూపాయల కళ్యాణ లక్ష్మి ఇచ్చే గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభు

త్వం అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఎలక్షన్ లు వచ్చినప్పుడే రంగురంగుల కండువాలు వేసుకొని మీ ముందుకు వచ్చే సీజనల్ నాయకుల మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుబడుతుందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి మీ గ్రామాల్లోని మీ ఇంటి ముందు సాక్ష్యంగా ఉన్నది. కేసీఆర్ అభ్యర్థులుగా మేము మీ కళ్ళ ముందే ఉన్నాము. మీ కష్ట సుఖాల్లో అన్ని వేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మెలిగే, కేసీఆర్ అభ్యర్థిగా మేము కావాలా...! అన్ని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి, ఎన్నికల తరువాత కనుమరుగయ్యే సీజనల్ నాయకులు కావాలో విజ్ఞులైన నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకుల స్ఫూర్తితో అభివృద్ధిలో సత్తుపల్లి నియోజవర్గాన్ని జిల్లా, రాష్ట్రం లోనే ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశామని ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్ బాబు , బిఆర్ఎస్ అధ్యక్షులు పాలేపు రామారావు,పెదకంటి రామకృష్ణ,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లక్కినెని రఘు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్ రావు, కాటమనేనీ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జీవిఆర్‌కు మదర్ థెరిస్సా అవార్డు

- గోల్ మెడల్ ప్రదానం

ఏన్కూరు, ఆగస్టు 27(మనం న్యూస్): ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు విశేష సేవలను గుర్తించి న్యూ లైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ నిర్వాహకులు మదర్ థెరిస్సా అవార్డును ప్రకటించి, గోల్ మెడల్‌తో సన్మానించారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల అవార్డుల కార్యక్రమంలో జిల్లా నుంచి గుడ్ల వెంకటేశ్వరరావును ఎంపిక చేశారు. ఈ మేరకు సినీ నటుడు, నిర్మాత గౌతమ్ రాజు, నటుడు గురుస్వామి, కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, న్యూ లైఫ్ థియాలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ పి.జోసెఫ్, తెలంగాణ కోఆర్డినేటర్ ఎస్.కె పక్రుద్దీన్ చేతులు మీదుగా అవార్డును అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. తన సేవలను గుర్తించిన యూనివర్సిటీ నిర్వాహకులకు జీవిఆర్ ధన్యవాదాలు తెలిపారు. దీంతో జీవిఆర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జెడ్పీ చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

ఇల్లందు, ఆగస్టు 27 (మనం న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 14, 16,11 వ వార్డుల్లో కోరం కనకయ్య గడప గడపకూ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ విధి విధానాలను వ్యతిరేకిస్తున్న 16వ వార్డు నందు 25 కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య కాంగ్రెస్పార్టీలోకి ఆహ్వానించారు...ఈ కార్యక్రమంలో వారివెంట పట్టణ అధ్యక్షుడు దొడ్డాడాని యేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, ఎస్టీ సెల్ నాగరా జు,ఐ.ఎన్.టి.యూ.సి మహబూబ్, సీనియర్ నాయకులు జీ.వీ భద్రం, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివా సరావు, గొడుగు వేణు, గందె సదానందం, భోగి నంద కిషోర్, నెల్లూరి సైదులు, వెంకట నారాయణ, ఇమామ్, జగన్నాధం, బచ్చల వెంకన్న, రాంచందర్, మహిళా నాయకు రాళ్ళునిర్మల, పద్మ, విజయ, సుజాత, పత్తిస్వప్న, స్వరూప, చుంచమ్మ, శారదా, సరస్వతి, స్వాతి, చుక్కమ్మ, పద్మ, ఫిరోజ్, సందీప్,రమేష్,కుక్కల వెంకటేశ్వర్లు,పెద్దినేని హరినాథ్ బాబు, మండల రాము, తాటి బిక్షం, కాకాటి భార్గవ్, ఆముదాల ప్రసాద్, గుగ్లోత్ నాగార్జున, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, శివరాత్రి ఎల్లయ్య, శెట్టి రవి, పత్తి రంజిత్, పాయం ఆంజనేయులు, కౌషిక్, సప్పిడి ప్రవీణ్, కమల్, బల్లెం సాల్మన్, తదితరులు పాల్గొన్నారు...

సింగరేణి సంస్థలో ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటి) -ఈ1 గ్రేడ్ పోస్ట్‌ల భర్తీకి రాత పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 27, (మనం ప్రతినిధి) :సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ప్రోగ్రామర్ ట్రైనీ(ఐటి) -ఈ1 గ్రేడ్ పోస్ట్ లను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో సింగరేణి యాజమాన్యం వ్రాత పరీక్ష నిర్వహించింది. మొత్తం '4' ఖాళీలకు గాను అర్హులయిన '532' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '477' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య పర్యవేక్షించారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోస పోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య, జిఎం విజిలెన్స్ (ఈ అండ్ ఎం) కే.ప్రసాద రావు, జిఎం(సెక్యూరిటీ) బి.ఆర్.దీక్షితులు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, చీఫ్ సెక్యూరిటీ సిహెచ్. శశి ధర రాజు, డిజిఎం పర్సనల్ లు ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాల రావు, విజిలెన్స్ ఆఫీసర్లు రాజేందర్ రెడ్డి, బి.వి.చలపతి రావు, ఎన్.మేనేజర్ ఐటి చంద్రశేఖర్, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, సీనియర్ పిఓ కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

కెసిఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయింది

- పండరిపూర్ ఎమ్మెల్యే ఔతాడే

బోధన్, ఆగస్టు 27, (మనం న్యూస్): తెలంగాణలోని కెసిఆర్ సర్కార్ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని పండరిపూర్ ఎమ్మెల్యే మహాదేవ్ ఔతాడే అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఆయన వారం రోజుల పాటు పర్యటించారు. కార్యక్రమం చివరి రోజు ఆదివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం మీడియా తో మాట్లాడుతూ కెసిఆర్ మహారాష్ట్రకు వచ్చి తెలంగాణ మోడల్ ప్రభుత్వం తీసుకొస్తామని అంటున్నారని,తెలంగాణను మాత్రం అన్ని రంగాల్లో నిర్వీర్యం చేశారని అన్నారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఎన్నికలలో ప్ర జలకు హామీ ఇచ్చి కేసీఆర్ మాట తప్పారని,ఫ్యాక్టరీ మూతపడడం తో బోధన్ పట్టణం తన ప్రాభవాన్ని కోల్పోయిందని అన్నారు. వేలాదిమంది కార్మికులు వారి కుటుంబాలతో సహా రోడ్డున పడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం, ఉపాధి, పారిశ్రా మిక రంగాలను తెలంగాణ ప్రభుత్వం విస్మరిం చిందని అన్నారు. జనాభాపరంగా పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర తో సమానంగా ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను భ్రష్టు పట్టించారని అన్నారు. ఈ సారి బోధన్ నియోజకవర్గంలో

బిజెపి పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని అన్నారు. కె సిఆర్ హఠావ్, తెలంగాణ బచావో నినాదంతో బోధన్ నియోజకవర్గం బిజెపి కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి వ డ్డి మోహన్ రెడ్డి,అడ్లురి శ్రీనివాస్, శ్యామ్ సుందర్ వరహి,సీనియర్ నా యకులు నరసింహ రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజ్, మండల అధ్యక్షులు రాజురే మనోహర్, మండల అధ్యక్షులు, ప్రజాప్రతిని ధులు, బీజేపీ సీనియర్ నాయకులు, ఐటీ సెల్ కన్వీనర్లు,శక్తి కేంద్రం ఇంచార్జు, బూత్ అధ్యక్షు లు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణకు వత్తాసు పలికితే చంద్రబాబుకు పట్టిన గతే

- మాలమహానాడు డివిజన్ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్
- రేవంత్ దిష్టిబొమ్మ దహనం

బోధన్, ఆగస్టు 27, (మనం న్యూస్): రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీల వర్గీకరణకు వత్తాసుపలికితే గతంలో చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని మాల మహానాడు బోదన్ డివిజన్ అధ్యక్షుడు మాదస్తు శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం బోధన్ లో విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు భాజపా,కాంగ్రెస్ పార్టీలు కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణ నాటకాన్ని తెరమీదకు తేవడం రాజకీయ స్వలాభం కోసమే అన్నారు. అనంతరం టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దళితుల జోలికొస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నిరడి రవి, బోధన్ డివిజన్ కన్వీనర్ మచ్చురి దేవేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు కారం స్వామి,సహాయక కార్యదర్శులు, సంజీవ్ వాగ్మరే, దాసరి శ్యామ్,రాహుల్ సాన్ కాంబ్లే, అలోక్ చండ్, సిర్సే విఠల్, ఇందుర్ సాయిలు,డిస్కో సాయిలు, సలంపడ్ కృష్ణ, చరణ్, యాపారు సత్యనారాయణ, గౌతం, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

భీంగల్, ఆగస్టు 27, (మనం న్యూస్): భీంగల్ మండలం సుదర్శన్ తండాకు చెందిన యువజన కాంగ్రె స్ నాయకులు భూక్య సురేష్, రమేశ్, భూక్య జగన్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, టౌన్ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కుంట రమేశ్ యూత్ అధ్యక్షుడు అవినాష్, కొరాడి రాజు, పల్లె శేకర్, సేవాలాల్, కొరాడి లింబాద్రి, రంజిత్, సంతోషం,మండల కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

బోధన్, ఆగస్టు 27, (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీని చేర్చే ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జాతీయ యువజన కాంగ్రెస్ అనుసంధానకర్త నితిన్ సర్ నాయక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రచార వ్యూహం అంశాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఫర్హాన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బోధన్, నవీపేట్, రెంజల్, ఎడపల్లి మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజామాబాద్ అన్ని స్థానాల్లో బిజెపి విజయం ఖాయం

- మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపూరావు..

ఆర్మూర్, ఆగస్టు 27, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని మహారాష్ట్రలోని వని ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాపూరావు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ తో పాటు జిల్లా ప్రజలు ఒకసారి బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మంచి సుపరిపాలన అందిస్తామన్నారు. రాజకీయాలలో డబ్బు సంపాదించడం ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయాలన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలతో పాటు శాసనసభ ఎన్నికలు జరిగే మరో నాలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే ప్రభాస్ యోజనలో 17 రాష్ట్రాల నుంచి ఎమ్మెల్యేలు వారం రోజుల పాటు పర్యటిస్తున్నారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అన్ని వర్గాల ప్రజలు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, మహిళలు, రైతులు, యువకులతో కలిసి మాట్లాడినట్లు వివరించారు. దేశంలో ప్రధాని మోడీ చొరవతో చంద్రయాన్ 3 విజయవంతం అయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయలేదన్నారు. అవినీతి, అధికార దాహంతో అరాచకాలు చేస్తున్నారన్నారు. ఆర్మూర్ పట్టణంలో జీవన్ రెడ్డి నిర్వహించిన ర్యాలీలో విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులు, రోడ్డు, డివైడర్లపై ఫ్లెక్సీలు, పార్టీ రంగును వేయడం చట్ట విరుద్ధమన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగా రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకుడుపైడి రాకేష్ రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు విజయభారతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందాపూర్ రాజేష్, మారంపల్లి గంగాధర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతల శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు ఉదయ్, రోహిత్ రెడ్డి నాయకులు పాన్ శ్రీనివాస్, సురేష్ రెడ్డి సంతోష్ రెడ్డి, దొండి ప్రకాష్, విజయానంద్, దేగాం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టేకుమట్ల, ఆగస్టు 27, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని గర్మిళపల్లి హైస్కూల్లో 1990 బి91 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి జీవిత దశలో విద్య బుద్ధులు నేర్పి జీవితాలను తీర్చిదిద్దిన గురువులను ఘనంగా శాలువాతో సన్మానించి , జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థి దశలో తాము అనుభవించిన మధుర జ్ఞాపకాలను, గత స్మృతులను గుర్తు చేసుకొని ఆనందించారు. ప్రస్తుత ఉన్నత స్థితికి కారణం తమ గురువులు అందించిన విజ్ఞానమే అని ప్రతి ఒక్కరు తెలియజేశారు. పదో తరగతి పూర్తయి 32 సంవత్సరాలైనా, పాఠశాల మీద అభిమానంతో అంప్లిఫైర్, మైక్ సెట్, మౌత్ లను తాము చదువుకున్న పాఠశాలకు జ్ఞాపక చిహ్నంగా అందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోమ్మటి శంకరయ్య మాట్లాడుతూ విద్యను అందించి, గొప్ప జీవితాలని ఇచ్చిన పాఠశాలను గుర్తించుకొని పాఠశాలకు బహుమానంగా సౌండ్ సిస్టం ని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థులందరూ సహకరిస్తే విద్యాభివద్ధి జరిగి సంపూర్ణ అక్షరాస్యత శాతం సంతరించుకొని, గ్రామం అభివద్ధి పథంలోకి దూసుకెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1990బి 91 విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన పొలాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్(ఇంగ్లీష్), కోటేశ్వర్ రావు(సాంఘిక శాస్త్రం), బక్కయ్య శాస్త్రి (హిందీ), వెంకటేశ్వర్ (డ్రాయింగ్ టీచర్)లు పాల్గొనగా, ఆనాటి విద్యార్థులు ఆడిచర్ల శ్రీనివాస్ కోదురుపాక కిరణ్, సోరుపాక సదానందం, కటకం శ్రీనివాస్, బుడమే సదానందం, ఏక్ సదనందం,పెర్కారి వాణి, గీధ సుజాత , గీధ శ్రీదేవి, మారం సత్య దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో మరిచిన బంగారాన్ని అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు

వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ : ఆటోలో మర్చిపోయిన సూమారు 12 లక్షల రూపాయల విలువగల 240 గ్రాముల బంగారు అభరణాలు వున్న బ్యాగును నిమిషాల వ్యవధిలో గుర్తించి తిరిగి బాధిత మహిళకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అప్పగించారు. ఈ సంఘటన సంబంధించి ట్రాఫిక్ ఏసిపి భోజరాజు వివరాలను వెల్లడిస్తూ గత రాత్రి కాశిబుగ్గ, ఇందిరమ్మ కాలనీకి చెందిన కందగట్ల జోత్స్న వరంగల్ చౌరస్తా బట్టలతో పాటు తన ఇంటిలోని బంగారు. అభరణాలకు మెరుగు పెట్టించుకొని ఆటోలో కాశిబుగ్గ చౌరస్తాలో దిగి ఇంటికి వెళ్ళింది. వెళ్ళి బంగారు అభరణాల బ్యాగు ఆటోలోనే మర్చిపోయింది. సదరు బాధిత మహిళ కాశిబుగ్గ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న రెగార్డు ఎర్ర రవికి సమాచారం ఇవ్వడంతో తక్షణమే అప్రమత్తమైన రెగార్డు తన మ్యాన్ ప్యాక్ ద్వారా ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు, మిగితి ట్రాఫిక్ సిబ్బంది సమాచారం అందించాడు. వెంటనే అప్రమత్తమైన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వరంగల్లోని అన్ని ఆటో స్టాండ్లతో పాటు, ఆటో యూనియన్ కు సమాచా రం ఇచ్చారు. బాధిత మహిళ ప్రయాణించిన ఆటో డ్రైవర్ తన దగ్గర వు న్న బ్యాగును గుర్తించి ఆటో యూనియన్, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోలోని బంగారు అభరణాల బ్యాగును స్వాధీనం చేసుకోని బాధిత మహిళకు ట్రాఫిక్ ఎసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న, ఎస్ఐ శ్రవణ్ కుమార్, రెగార్డ్ రవి సమక్షంలో బాధిత మహిళకు బంగారం వున్న బ్యాగును తిరిగి అప్పగించారు. ట్రాఫిక్ రెగార్డు రవి తోపాటు ట్రాఫిక్ అధికారులు వేగంగా స్పందించి నిమిషాల వ్యవధిలో 12 లక్షల విలువైన 240 గ్రాముల బంగారు అభరణాలు వున్న బ్యాగును తిరిగి తమకు అప్పగించినందుకు బాధిత మహిళతో పాటు వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేసారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఎల్బీనగర్, ఆగస్టు 27, (మనం న్యూస్): చైతన్యపురి డివిజన్ పరిధిలోని శాలివాహన నగర్‌లో కొత్తగా నెలకొల్పిన ఆర్.జి. కుండ బిర్యాని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హోటల్‌కు వచ్చే వినియోగదారులకు నామమాత్రపు రుసుముతో నాణ్య మైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూసారాం భాగ్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి, మలక్పేట్ బి.ఆర్.ఎస్.ఎమ్మెల్యే అభ్యర్థి అజిత్ రెడ్డి గారు, నిర్వాహకులు గణేష్ మరియు నాయకులు చైతన్య పురి డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధ్యక్షులు జలంధర్, సీనియర్ నాయకులు సాయి, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు నవీన్, గణేష్, నాగరాజు, మహేష్, రాకేష్, రాజు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించాలి
- రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్ ఖాన్

హుస్నాబాద్, ఆగస్టు 27, (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్‌ఖాన్ అన్నారు. పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్ ఖాన్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలను ప్రజలకు తెలిపేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆయన కోరారు. యాత్ జోడో బూత్ జోడో కార్యక్రమంతో పార్టీని క్షేత్రసాయిలోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మండ సుమన్, చిదురాల సురేశ్, జిల్లా కార్యదర్శి బోయిని నరేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు మ్యాదరబోయిన శ్రీకాంత్, బూరుగు సతీశ్, ముడికే ప్రశాంత్, ఆయా మండలాల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, రెడ్డి యాదగిరి, ఆసరి రఘు, నారగోని నరేందర్, చెన్నవేని విద్యాసాగర్, కూన విశ్వతేజ, అంబాల శ్రీకాంత్, ఎర్రోళ్ల చైతన్య, తదితరులున్నారు.

కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

- గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా

దామెర, ఆగస్టు 27, మనం న్యూస్ : నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ గూటికి చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఎదురు లేని శక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి అవుతున్నట్లు గమనిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఉత్సహం చూపుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యం అవుతుందని నాయకులకు విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ సాధించిన పార్టీ ఏదైనా సాధిస్తుందన్న నమ్మకం ప్రజలలో బలంగా ఉందన్నారు. జరుగుతున్న అభివద్ధిని అందరూ గమనిస్తున్నారని అన్నారు. అను నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నానన్నారు. పార్టీలో చేరినవారు చుక్క బాస్, ఈసంపెల్లి మొగిలి, గడ్డం రంజిత్ కుమార్, మేకల ఎల్లయ్య, చుక్క యుగెందర్, అకునూరి రవి, ఈసంపెళ్ళి శ్రీను, గడ్డం టోనీ, గడ్డం సురేందర్, మేకల కిషన్, చుక్క చిరంజీవి, చుక్క నాధం, చుక్క మొగిలి, ఈసంపెల్లి సారంగపాణి, గడ్డం రాంచందర్, మేకల దేవేందర్, గడ్డం రమేష్ ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరూరి

వరంగల్ టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలని వరద బాధితులకు బాలవికాస, ఆమెజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జంగ కుమార్ మార్కెట్ డైరక్టర్ గనిపాక విజయ్, ప్యాక్స్ చైర్మన్లు రాజేశ్, వనం రెడ్డి, రమేష్, కాలని అధ్యక్షుడు మల్లేశం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి పేదలే.. రేపటి ఆర్థికవృద్ధికి చోదకులు



న్యూఢిల్లీ, ఆగస్టు 27 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ విధానాల వల్ల రానున్న కొన్నేళ్లలో దేశంలో మధ్యతరగతి ప్రజల సంఖ్య భారీగా పెరుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఈ పరిణామం దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన బిజినెస్ 20 (బి20) సదస్సులో మోడీ ప్రసంగించారు. ఇటీవల కాలంలో కోట్లాది మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడుతున్నారని, వారంతా మధ్య తరగతికి, పేదరికానికి మధ్యలో జీవిస్తున్నారని చెప్పారు. దీనినే 'నియో మిడిల్ క్లాస్'గా ఆయన అభివర్ణించారు. త్వరలోనే వీరంతా మధ్యతరగతి వర్గంలోకి చేరేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. 'పేదరికం నుంచి బయటకి వచ్చిన నియో మధ్యతరగతి వర్గీయులు భారత్‌లో అతిపెద్ద వినియోగదారులుగా మారుతారు. కొత్త ఆకాంక్షలతో భారతదేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తారు. రానున్న రోజుల్లో పేదల అభ్యున్నతికి ప్రభుత్వాలు ఏమైనా చేయాలనుకుంటే.. లబ్ధిదారులు మధ్యతరగతి వారే ఉంటారు తప్ప పేదలు ఉండరు. ప్రస్తుతం చేపడుతున్న పేదల సంక్షేమ విధానాల వల్ల రానున్న ఐదారేళ్లలో దేశవ్యాప్తంగా మధ్య తరగతి జనాభా భారీగా పెరుగుతుంది' అని మోడీ వ్యాఖ్యానించారు. మధ్యతరగతి ప్రజల్లో పెరిగిన కొనుగోలు శక్తి.. వాణిజ్యాభివృద్ధికి సహకరిస్తుందన్నారు. స్వార్థపూరిత చర్యల వల్ల దేశానికిగానీ, ప్రపంచానికిగానీ ఎలాంటి ఉపయోగం ఉండబోదని తేల్చి చెప్పారు. ఉత్పత్తి దారులకు, వినియోగదారుల మధ్య సమతూకం ఉన్నప్పుడే లాభదాయకమైన మార్కెట్ సాధ్యపడుతుందని మోడీ అభిప్రాయపడ్డారు. ఇది కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ వాణిజ్యానికి కూడా వర్తిస్తుందని చెప్పారు. ఇతర దేశాలను కేవలం మార్కెట్ కోణంలో మాత్రమే చూడటం వల్ల.. ఇప్పుడు కాకపోయినా, కొన్నేళ్ల తర్వాతైనా వాణిజ్యానికి హాని కలిగే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ఆయా వ్యాపారాల్లో సభ్య దేశాలను కూడా భాగస్వాములను చేస్తూ.. ముందుకు సాగితే ప్రగతి పథంలో పయనించవచ్చని బీ20 ఫోరం సభ్యులను ఉద్దేశించి అన్నారు. వినియోగదారుల సంరక్షణకు పెద్ద పీట వేయాలన్న మోడీ.. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ వినియోగదారుల సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. వచ్చే నెలలో ఢిల్లీలో జీ20 సదస్సు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా దేశాల మధ్య వ్యాపార సంబంధిత విషయాలను చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదికే బిజినెస్ 20 లేదా బీ20 ఫోరమ్. గ్లోబల్ బిజినెస్ కమ్యూనిటీకి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది. 2010లో దీనిని ఏర్పాటు చేశారు. తాజాగా ఈ బీ20 ఫోరమ్ జీ20 సదస్సుకు 54 సిఫారసులు చేసింది. అంతేకాకుండా వాణిజ్యాభివృద్ధికి జీ20 సభ్య దేశాలు చేపట్టాల్సిన 172 విధానపరమైన చర్యలను సూచించింది.

వినియోగదారులు, వ్యాపార సంస్థల మధ్య నమ్మకం బలంగా ఉండాలని ప్రధానమంత్రి చెప్పారు. వినియోగదారుల హక్కుల పట్ల సంబరపడేదానికన్నా వినియోగదారుల సంరక్షణ పట్ల దృష్టి సారించాలని వ్యాపారవేత్తలకు సూచించారు. క్రిప్టో కరెన్సీలకు సంబంధించిన సమస్యల పరిష్కరించుకోవడానికి సమగ్ర, ఏకీకృత వైఖరి అవసరమన్నారు. వినియోగదారుల పరిరక్షణ గురించి మనం మాట్లాడగలమా? అది సకారాత్మక సంకేతాలను పంపిస్తుంది. వినియోగదారుల హక్కుల సమస్యలను పరిష్కరిస్తుంది. మనం వ్యాపారస్థులు వినియోగదారుల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి' అని మోడీ చెప్పారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఏదో ఒక రోజున జరుపుకోవాలని సూచించారు. క్రిప్టో కరెన్సీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర, ఏకీకృత వైఖరి అవసరమని తెలిపారు. ఉత్పత్తిదారులు, వినియోగదారులప్రయోజనాల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే లాభదాయక మార్కెట్ సుస్థిరమవుతుందని చెప్పారు. ఇతర దేశాలను కేవలం మార్కెట్లుగా పరిగణించడం వల్ల ప్రయోజనముండదని, అలా చూడడంవల్ల ఉత్పత్తిదారులైన దేశాలకు నేడో, రేపో హాని జరుగుతుందని చెప్పారు. అభివృద్ధిలో అందరినీ సమభాగస్వాములు చేయడం మన ముందున్న మార్గమని అన్నారు. మరింత ఎక్కువగా వినియోగదారుల కేంద్రంగా వ్యాపారం జరిగే విధంగా వ్యాపారాన్ని తీర్చిదిద్దడం ఎలాగో మనం చెప్పగలమా? అని ప్రశ్నించారు.' మీరు(వ్యాపారులు) ప్రజలంతా పండగ ఉత్సాహంతో ఉన్నప్పుడు భారత దేశానికి వచ్చారు. ఈ సారి భారత దేశంలో పండగల సీజన్ ఆగస్టు 23న ప్రారంభమైంది. చంద్రుని ఉపరితలంపైకి చంద్రయాన్3 దిగినందుకు ఈ సంబరాలు జరుగుతున్నాయి. భారత దేశ లూనార్ మిషన్ విజయవంతమవడంలో ఇస్రో ప్రధానపాత్ర పోషించింది.అంతేకాకుండా భారత దేశంలోని పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, ప్రైవేటు కంపెనీలు కూడా ఈ విజయంలో చాలా ముఖ్యమైన పాత్రను పోషించాయి. ఇది సైన్స్, పారిశ్రామిక రంగం సాధించిన విజయం అని ప్రధాని అన్నారు. భారత దేశానికి సమ్మిళితత్వ విజన్ ఉందని, అందుకే జి20 సవదస్సుకు ఆఫ్రికా దేశాలను ఆహ్వానించామన్నారు. భారత దేశంలో ప్రతిభావంతులైన యువత అత్యధికంగా ఉందన్నారు. ఇండస్ట్రీ 4.0సమయంలో డిజిటల్ విప్లవానికి దేశం నాయకత్వం వహిస్తోందన్నారు. సామర్థ్యాన్ని సౌభాగ్యంగా, అడ్డంకులను అవకాశాలుగా,ఆకాంక్షలను విజయాలుగా మార్చే సత్తా వ్యాపార రంగానికి ఉందన్నారు. వ్యాపారం చిన్నదయినా, పెద్దదయినా, స్థానికంగా లేదా అంతర్జాతీయ స్థాయిలో జరిగేదైనా ప్రతి ఒక్కరినీ అభివద్ధి చేస్తుందన్నారు. సమర్థవంతమైన ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో భారత దేశ పాత్ర గురించి మాట్లాడుతూ, గ్లోబల్ సప్లై చైన్‌ను ప్రపంచం ఒకే విధంగా చూడడం సాధ్యం కాదన్నారు. అవసరమైనప్పుడు అంతరాయాలు ఏర్పడే సరఫరా వ్యవస్థను సమగ్రమైన వ్యవస్థగా పిలవగలమా? అని ప్రశ్నించారు. ఈ సమస్యకు పరిష్కారం భారత దేశమేనని చెప్పారు. భారత దేశంలో హరిత ఇంధనంపై దృష్టి సారించామన్నారు. సౌర విద్యుత్, ఇంధన రంగాల్లో సాధించిన విజయాలను గ్రీన్ హైడ్రోజన్ రంగంలో కూడా పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని దేశాలను కలుపుకొని పోవాలని భారత దేశం కోరుకుంటోందని, అంతర్జాతీయ సౌర కుటుంబం రూపంలో అది ప్రతిఫలిస్తోంది.

1700 గుహలు వెలుగులోకి..

షిల్లాంగ్, ఆగస్టు 27 : మేఘాలయ రాష్ట్రంలో 1700 గుహలను వెలుగులోకి తెచ్చిన ఆ రాష్ట్రానికి చెందిన బ్రియాన్ డి ఖర్పరాన్ను ఆయన బృందాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. మన్‌కీబాత్ ప్రసంగంలో ప్రధాని ప్రత్యేకంగా బ్రియాన్ డి ఖర్పరాన్ సేవలను కొనియాడారు. 1964లో బ్రియాన్ స్కూలు విద్యార్థిగా మొట్టమొదటిసారి గుహలను కనుగొనడం ప్రారంభించారని, 1990లో ఆయన తన స్నేహితునితో కలిసి అసోసియేషన్ నెలకొల్పారని, దీని ద్వారా రాష్ట్రంలో ఎవరికీ తెలియన్ గుహలను కనుగొనగలిగారని ప్రధాని మోడీ వివరించారు. మేఘాలయలో ఉండే గుహలను సందర్శించడానికి ప్రయత్నించాలని దేశ ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. మేఘాలయ అడ్వెంచరర్స్ అసోసియేషన్ సంస్థాపక కార్యదర్శి ఖర్పరాన్ ఇంతవరకు మేఘాలయ రాష్ట్రంలో 537.6 కిమీ పరిధిలోని గుహలను మ్యాప్ చేయగలిగారు.

ఢిల్లీ రోడ్లన్నీ సుందరమయం

- జి 20 సదస్సు.. 6.75 లక్షల పూలకుండీలతో ఢిల్లీ రోడ్ల అలంకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : జి 20 సదస్సు సందర్భంగా దాదాపు 6.75 లక్షల పూలకుండీలు, దళాలతో ఢిల్లీ నగరంలోని 61 రోడ్లను వేదికలను అందంగా అలంకరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సర్దార్ పటేల్ మార్గ్, మదర్ థెరిస్సా క్రీసెంట్, తీన్ మూర్తి మార్గ్, దౌలా కుయాన్ ఐజిఐ ఎయిర్‌పోర్ట్ రోడ్, పాలం టెక్నికల్ ఏరియా, ఇండియా గేట్ సిహెక్సాగన్, మండీ హౌస్, అక్బర్ రోడ్, ఢిల్లీ గేట్, రాజ్ఘాట్, ఐటిపిఓ తదితర ప్రధాన రోడ్లను పూలకుండీలతో అలంకరిస్తారని రాజ్ నివాస్ అధికారులు తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అధ్యక్షతన సన్నాహక సమావేశం ఆయా ఏజెన్సీలను గుర్తించి మొక్కలను, పూలకుండీలను, తమ నర్సరీల నుంచి సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు అటవీ విభాగం, ఢిల్లీ పార్కులు, గార్డెన్ సొసైటీ, పిడబ్లుడి, డిడిఎ తదితర ఐదు విభాగాలు, ఏజెన్సీలు మొక్కలను సేకరించే కార్యక్రమం చేపట్టాయి. ఇప్పటికే 4.05 లక్షల పూలకుండీలను 61 రోడ్లలో అలరించడమైంది.

ప్రిగోజిన్ మృతిపై రష్యా అధికారిక నిర్ధారణ

మాస్కో, ఆగస్టు 27 : వాగ్నర్ ప్రైవేటు సైన్యం అధినేత యెవెగెని ప్రిగోజిన్ మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. ఆయన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఉన్నట్లు, దీనిని నిర్ధారించుకున్నట్లు రష్యా దర్యాప్తు కమిటి ఆదివారం ఓ ప్రకటన వెలువరించింది. ఫోరెన్సిక్ పరీక్ష నిర్వహించారు. ప్రమాద ఘట నా స్థలిలో దొరికిన పది మృతదేహాలను గుర్తించారు. వారి పూర్వాపరాలను అధికారిక రికార్డుల మేరకు ధృవీకరించుకున్నార ని ప్రకటనలో తెలిపారు. బుధవారం రష్యాలో ప్రైవేటు విమానం ఒకటి కుప్పకూలి పది మంది దుర్మరణం చెందారు. వీరిలో పుత్పి తిరుగుబాటు చేసిన ప్రిగోజిన్ కూడా ఉండటం సంచలనానికి దారితీసింది. ప్రిగోజిన్‌తో పాటు ఆయన సైన్యానికి చెందిన కొం దరు అగ్రస్థాయి దళనేతలు కూడా ఉన్నారు.

కృత్రిమ మేధస్సుతో జగడాలు తీర్చలేరు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : న్యాయవ్యవస్థ, తీర్పు ప్రక్రియలో కృత్రిమ మేధ మానవ మేధస్సును భర్తీ చేయలేదని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కృత్రిమ మేధతో తయారైన ఏఐ అప్లికేషన్ చాట్‌జీపీటీ సేకరించిన ఆధారాలను అనుసరించి న్యాయస్థానాల్లో చట్టపరమైన తీర్పులకు తావులేదని పేర్కొంది. అయితే, చాట్‌జీపీటీ సేకరించిన ఆధారాలు ప్రాథమిక దర్యాప్తు కోసం ఉపయోగపడతాయని అభిప్రాయపడింది. భాగస్వామ్య సంస్థ తన ట్రేడ్ మార్కును ఉల్లంఘించిందంటూ ప్రముఖ పాదరక్షల ఉత్పత్తి సంస్థ క్రిస్టియన్ లౌబౌటిన్ వేసిన పరువునష్టం దావాపై చర్చ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈ వాఖ్యలు చేసింది. భారత్లో 'రెడ్ సోల్ షూ'కి తమ సంస్థ ట్రేడ్‌మార్క్ ఉందని, అయితే తమ వాణిజ్య భాగస్వామి సంస్థ దీనిని పట్టించుకోకుండా కాపీ కొట్టి.. సొంత ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తోందని దీనివల్ల తమ సంస్థ విశ్వసనీయత దెబ్బతింటోందని పేర్కొంటూ క్రిస్టియన్ లౌబౌటిన్ దిల్లీ హైకోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేసింది. చాట్జీపీటీ ద్వారా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం చాట్బోట్ ఇచ్చిన డేటా చట్టపరమైన తీర్పులకు ఆధారం కాబోదని వ్యాఖ్యానించింది. అది సేకరించిన డేటాలో కచ్చితత్వం లోపించే అవకాశం ఉందని, ఊహాజనితమైన సమాచారం కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. అయితే తాజా కేసులో ఇరు వర్గాల ఉత్పత్తులను పరిశీలించినట్లయితే ఉద్దేశ పూర్వకంగానే ప్రతివాది.. పిటిషర్ ఉత్పత్తులను కాపీ కొట్టారని, ఆ బ్రాండ్ పేరును వాడుకొని డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడ్డారని స్పష్టంగా అర్థమవుతోందని తెలిపింది. అయితే, వారిద్దరి వ్యాపార భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పిటిషనర్ బూట్ల డిజైన్లను గానీ, రంగులనుగానీ ఎట్టిపరిస్థితుల్లోనూ కాపీ చేయరాదని ప్రతివాదిని ఆదేశించింది. ఈ మేరకు పిటిషనర్తో ఒప్పందం చేసుకోవాలని చెప్పింది. ఒక వేళ ఒప్పందాన్ని అతిక్రమించినట్లయితే రూ.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు తాజా పిటిషన్ ఖర్చుల కింద ఫిర్యాదు దారుకు రూ.2 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో పేలుడు..

ఏడుగురి మృతి

బరసాత్ (పశ్చిమబెంగాల్), ఆగస్టు 27 : పశ్చిమబెంగాల్ లోని నార్త్ 24 పరగణా జిల్లా నీల్‌గంజ్ మోష్‌పోల్ ప్రాంతంలో ఆదివారం ఉదయం బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందారు. ఫ్యాక్టరీలో అనేక మంది పనిచేస్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలు ఉన్నారు. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఇళ్లు కూడా దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. అనేక మంది శిధిలాల కింద ఇరుక్కున్నట్టు భావిస్తున్నామని పోలీస్లు చెప్పారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. భారీ ఎత్తున పోలీసుల రిస్క్ దళాలు అక్కడకు చేరుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టారు. అక్రమంగా ఈ ఫ్యాక్షరీ నడుపుతున్నట్టు తెలుస్తోంది. గత మేలో రాష్ట్రంలోని ఏగ్రాలో అక్రమంగా నడుసున్న బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 12 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి అక్రమ ఫ్యాక్టరీలపై పర్యవేక్షణ సరిగ్గా ఉండడం లేదని బీజేపీకి చెందిన విపక్షనాయకుడు సువేందు అధికారి విమర్శించారు.

ముంబై హోటల్లో మంటలు..

ముగ్గురు మృతి



ముంబై, ఆగస్టు 27 : స్థానిక శాంతాక్రజ్ ఈస్ట్లో ఆదివారం మధ్యాహ్నం ఓ హోటల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారని , వీరిని చికిత్సకు ఆసుపత్రికి తరలించారని అధికారులు ఆదివారం తెలిపారు. ప్రభాత్ కాలనీలోని నాలుగు అంతస్తుల గెలాక్సీ హోటల్లో మధ్యాహ్నం 1.10 గంటలకు మంటలు చెలరేగాయి. దీనితో ఎలక్ట్రిక్ వైరింగ్, విద్యుత్ పరికరాలు, ఎసిలు, కర్టెన్లు, తివాచీలు, ఫర్నీచర్ తగులబడింది. మంటలలో చిక్కుపడి చనిపోయిన వారిని గుర్తించారు. వీరు రూపాల్ కంజీ (25), కిషన్ (28), కాంతిలాల్ గోర్దన్ వరా (48) అని నిర్ధారించారు. ఆసుపత్రికి తరలించేలోగానే వీరు చనిపోయినట్లు నిర్ధారణ అయింది. అగ్ని మాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులో పెట్టారు. అయితే అప్పటికే ప్రాణనష్టం జరిగింది.

ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌కు చంద్రుడితోపాటు అంగారక, శుక్ర గ్రహాల పైకి వెళ్లి పరిశోధనలు చేసే సత్తా ఉంది. అందుకు మన ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలి. దాంతోపాటు అంతరిక్ష పరిశోధనలకు పెట్టుబడుల అవసరం కూడా ఉంది. దానివల్ల అంతరిక్ష పరిశోధన రంగంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. ఇదే మా లక్షం' అని సోమనాథ్ అన్నారు. అలాగే దేశ అంతరిక్ష రంగ అభివృద్ధి గురించి ప్రధాని మోడీకి దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రధాని తమకు నిర్దేశించిన భవిష్యత్తు లక్ష్యాలను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సోమనాథ్ వెల్లడించారు. కేరళలోని తిరువనంతపురంలో ఉన్న భద్రకాళి ఆలయాన్ని సోమనాథ్ ఆదివారం సందర్శించారు. అనంతరం విలేఖరులు చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగుపెట్టిన స్థలాన్ని 'శివశక్తి'గా నామకరణం చేయడంపై ప్రశ్నించగా అందులో తప్పేంటన్నారు. విక్రమ్ ల్యాండర్ దిగిన చోటుకు శివశక్తి అనే పేరు పెట్టడాన్ని ఆయన సమర్థించారు. శివశక్తి తిరంగా (చంద్రయాన్ 2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి పెట్టిన పేరు. రెండు పేర్లు భారతీయతకు చిహ్నమని అన్నారు. జీవితంలో సైన్స్, ఆధ్యాత్మికం రెండు అంశాల పట్ల తనకు ఆసక్తి ఉందని తెలిపారు. అందుకే వివిధ ఆలయాలను సందర్శించడం తోపాటు అనేక గ్రంథాలను చదివి విశ్వంలో మనిషి మనుగడకు ఉన్న నిజమైన అర్థాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. చంద్రయాన్-3లో ల్యాండర్, రోవర్ పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. వాటి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని, రాబోయే రోజుల్లో వివిధ మోడల్లలో ల్యాండర్, రోవర్ పనితీరును పరీక్షించాల్సి ఉందని తెలిపారు. అప్పుడే మెరుగైన ఫలితాలు రాబట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముంబై ఇండియాపై అందరి దృష్టి

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : ఈ నెల 31వ తేదీన ముంబైలో జరిగే మూడో ప్రతిపక్ష భేటీపై రాజకీయ వర్గాల దృష్టి కేంద్రీకృతం అయింది. ఇండియా కూటమి ఎట్టకేలకు ముంబైలో రెండు రోజుల సమావేశాన్ని ఖరారు చేసుకుంది. ఈ భేటీ సందర్భంగానే ఇండియా కూటమి లోగో, 2024 లోక్‌సభ ఎన్నికలకు సీట్ల సర్దుబాట్ల విషయాలపై చర్చ జరుగుతుంది. ఇప్పుడు వెల్లడైన అజెండాతో ఈ విషయాలు స్పష్టం అయ్యాయి. ప్రతిపక్షాలు సంఘటితంగా ఒకే చిహ్నంపై ప్రజల్లోకి వెళ్లడం, అత్యంత జటిలమైన సీట్ల సర్దుబాట్లకు దిగడం ముంబై భేటీలో ప్రధానాంశాలు అవుతాయని అజెండాతో స్పష్టం అయింది. ఇండియా కూటమిలో 26 ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. ఈ కూటమిలోకి మరిన్ని ప్రాంతీయ పార్టీలు వచ్చి చేరుతాయని భావిస్తున్నారు. బిజెపి శివసేన ప్రభుత్వం అధికారంలో ఉన్న మహారాష్ట్రలో ఎన్సిపి చీలికల రాష్ట్రంలో ప్రతిపక్ష భేటీ జరగడం ప్రధాన విషయంగా మారింది. ఇండియా కూటమిలో మరికొన్ని పార్టీలు వచ్చి చేరుతాయని జెడియు నేత, ప్రతిపక్ష ఐక్యతకు నడుంబిగించిన నితీశ్ కుమార్ పాట్నాలో తెలిపారు. పాట్నాలో తొలిసారి ప్రతిపక్ష భేటీ జరిగేలా చేయడంలో నితీశ్ కీలక పాత్ర పోషించారు. తరువాత కాంగ్రెస్ ప్రాబల్య కర్నాటకలో రెండో భేటీ జరిగింది. ఇప్పుడు ముంబై వేదిక అవుతోంది. కొత్తగా ఏఏ పార్టీలు ఇండియా కూటమిలో చేరుతాయనే విషయాన్ని నితీశ్ వివరించలేదు. దీని గురించి ముంబైలో చెప్పడం జరుగుతుందని, అక్కడ సీట్ల సర్దుబాట్లు, ఎన్నికలకు సమాయత్తం గురించి చర్చించుకుంటామని జెడియు నేత తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు ప్రతిపక్ష వ్యూహాలపై ప్రధానంగా చర్చ జరగుతుంది. తన ప్రాధాన్యతకు ఎటువంటి అజెండాలేదని, బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను సంఘటితం చేయడమే తమ ముందున్న ఆలోచన అని నితీశ్ తెలిపారు. ఈశాన్య భారతం నుంచి కొన్ని పార్టీలు ఇండియా కూటమిలో చేరే అవకాశం ఉందని, ముంబై భేటీకి బాధ్యత వహించిన ఉద్ధవ్ ఠాకరే శివసేన నేత సంజయ్ రౌత్ ముంబైలో తెలిపారు. ముంబై శివార్లలోని గ్రాండ్ హ్యాత్ లగ్జరీ హోటల్లో ఇండియా సమావేశం జరుగుతుంది. దీనికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వస్తారని వివరించారు. కాగా కాంగ్రెస్ నేత మిలింద్ దియోరా మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పలు రాష్ట్రాలలో సీట్ల సర్దుబాట్లు జరిగాయని, కొన్ని రాష్ట్రాలకు సంబంధించి జాప్యం జరుగుతోందని అంగీకరించారు. ఈ భేటీ విజయవంతానికి ఎన్సిపి నేత శరద్ పవార్ పట్టుదలతో వ్యవహరిస్తున్నారు. శివసేన (యుబిటి), ఎన్సిపి, కాంగ్రెస్లు ఈ సమావేశ నిర్వహణ విషయాలను ఖరారు చేసేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశాయి. ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు నేతల చొప్పున కమిటీల రూపకల్పన జరిగింది.

బాస్మతి బియ్యం ఎగుమతిపై కేంద్రం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : బాస్మతి ముసుగులో నిషేధిత సాధారణ బియ్యం ఎగుమతులు జరుగుతున్నట్లు గమనించిన కేంద్ర ప్రభుత్వం వీటి కట్టడికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం నిషేధిత కోటా కింద ఉన్న బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతులను నిరోధించడానికి బాస్మతి బియ్యం ఎగుమతులపై అదనపు భద్రతా నిబంధనలను ప్రవేశపెట్టింది. బాస్మతీయేతర తెల్లబియ్యాన్ని తప్పుగా వర్గీకరించి అక్రమ ఎగుమతి చేస్తున్నట్లు విశ్వసనీయ క్షేత్రస్థాయి నివేదికలు అందినట్లు ప్రభుత్వం తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించింది. బాస్మతీయేతర తెల్లబియ్యాన్ని హెచ్ఎస్ కోడ్స్ ఆఫ్ పార్బాయిల్ రైస్, బాస్మతి రైస్ కింద ఎగుమతి చేస్తున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపింది. దేశీయంగా ధరలను కట్టడి చేయడానికి, ఆహార భద్రత కోసం గత జులై 20నుంచి బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతిని ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే.

భారత రీలే జట్టు సరికొత్త రికార్డు..

తొలిసారి ఫైనల్‌లో అడుగుపెట్టింది

బుడాపెస్ట్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్స్‌లో భారత రీలే జట్టు సంచలనం సృష్టించింది. ఆసియా కప్ రికార్డును తిరగరాస్తూ తొలిసారి ఫైనల్లో అడుగుపెట్టింది. శనివారం జరిగిన 4400 పురుషుల రీలే పోటీల్లో జమైకా, బ్రిటన్ జట్లను వెనక్కి నెట్టేసి మరీ భారత్ రెండో స్థానంలో నిలిచింది. మహమ్మద్ అనస్ యహియా, అమోజ్ జాకబ్, మహమ్మద్ అజ్మల్ వరియథోడి, రాజేశ్ రమేశ్‌లతో కూడాని బృందం చరత్ర సృష్టించింది. చిరుతల్లా పరుగెత్తిన వీళ్లు అద్భుతాన్ని ఆవిష్కరించారు. కేవలం 2 నిమిషాల 59.05 సెకన్లలో టార్గెట్ లైన్ దాటారు. అమెరికా రీలే జట్టు 2 నిమిషాల 58.47 సెకన్లలో ఫినిషింగ్ లైన్ దాటింది. భారత రీలే చరిత్రలో ఇది మర్చిపోలేని రోజు అని చెప్పాలి. ఆసియా కప్లో వీళ్లు మూడు నిమిషాల్లో లక్ష్యాన్ని చేరారు. రీలే పరుగులో భారత జట్టు ప్రదర్శనకు అభిమానులే కాదు తోటి అథ్లెట్లు కూడా ఫిదా అయ్యారు. అమెరికాకు చెందిన జస్టిన్ రాబిన్సన్ అయితే తాను నమ్మలేకపోయానని అన్నాడు. 'ఫైనల్ పోరులో నా శక్తిని ఉపయోగంచాలనే ఆలోచనతో ఉన్నా. కానీ, ఒక్కసారిగా నా వెనకాల ఎవరో వేగంగా పరుగెత్తుకు వస్తున్నారని తెలుసుకున్నా. అతను భారతీయుడనే సంగతి నాకు తెలియదు. వాళ్లు పరుగెత్తడం చూసి నిజంగా విస్తుపోయాను' అని రాబిన్సన్ తెలిపాడు.

కారు యాక్సిడెంట్‌లో మాజీ ఒలింపియన్ దుర్మరణం



ఒలింపియన్, ప్రొఫెషనల్ ఫిగర్ స్కేటర్ అలెగ్జాండ్రియా పాల్ దుర్మరణం పాలైంది. కెనడాలో మంగళవారం జరిగిన కారు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయింది. టొరంటో పట్టణానికి 112 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగింది. నిర్మాణ దశలో ఉన్న టౌన్ షిప్ నుంచి రోడ్డు మీదకు వచ్చిన ఒక పెద్ద ట్రక్కు అదుపు తప్పి ఏడు వాహనాలను ఢీ కొట్టింది. అందులో అలెగ్రాండ్రియా నడుపుతున్న కారు కూడా ఉంది. ఆ సమయంలో కారులో ఆమె, పది నెలల కొడుకు ఉన్నాడు. అయితే.. అలెగ్జాండ్రియా అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. ఈ ప్రమాదంలో ఆమె కొడుకు మాత్రం సరక్షితంగా బయటపడ్డాడు. అలెగ్జాండ్రియా తన భర్త మిచెల్ ఇస్లాంతో కలిసి కెనడా తరపున 2014 వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొంది. మిక్స్డ్ ఐస్ డాన్స్ పోటీల్లో వీళ్లు 18వ స్థానంలో నిలిచారు. వీళ్లిద్దరికి 2009 నుంచే పరిచయం ఉంది. జంటగా స్కేటింగ్ ప్రాక్టీస్ చేసేవాళ్లు. పలు వేదికలపైన ఎన్నో అవార్డులు అందుకున్నారు. మనసులు కలవడంతో 2021లో పెళ్లితో ఒక్కటయ్యారు. దాంతో, స్కేటింగ్కు వీడ్కోలు పలికిన అలెగ్రాండ్రియా జ్యూరిస్ డాక్టర్ డిగ్రీ సంపాదించింది. నిరుడే ఈ జంటకు పండంటి బాబు పుట్టాడు. అంతా మంచిగా జరుగుతున్న సమయంలో ట్రక్కు రూపంలో మృత్యువు అలెగ్జాండ్రియాను కబలించింది. ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఆమె31 ఏళ్లకే కన్నుమూయడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు.

టెన్నిస్ కోర్టులో ఫుట్‌బాల్..

అభిమానులను ఫిదా చేసిన టాప్ సీడ్స్

వాళ్లిద్దరూ వరల్డ్ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్స్. రాకెట్ అందుకున్నారంటే ప్రత్యర్థులను చిత్తు చేసేంత వరకు విశ్రమించరు. అలాంటిది ఈ ఇద్దరూ టెన్నిస్ కోర్టులో జాలీగా ఫుట్బాల్ ఆడారు. తమ ఫుట్బాల్ నైపుణ్యంతో ఫ్యాన్స్ను ఫిదా చేశారు. ఇంతకు వాళ్లు సాకర్ ఎందుకు ఆడారో తెలుసా..? యూఎస్ ఓపెన్ టోర్నీ ప్రారంభానికి ముందు ఆర్థర్ అషే కిడ్స్ డే నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కిడ్స్ డేలో పురుషుల సింగిల్స్ టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్, మహిళల సింగిల్స్ నంబర్ 1 ఇగా స్వియటెక్.. ఇద్దరూ తమ సాకర్ నైపుణ్యం ప్రదర్శించారు. వీళ్లు ఫుట్బాల్ ఆడుతున్న వీడియోను యూఎస్ ఓపెన్ నిర్వాహకలు సోషల్మీడియాలో పెట్టారు. అందులో అల్కరాజ్ పెనాల్టీ స్టయిల్ కిక్, హెడర్ గోల్తో ఆకట్టుకున్నాడు. స్వియాటెక్ కూడా అతడికి ధీటుగా ఫుట్బాల్ ఆడి ప్రేక్షకులను అలరించింది. ఆగస్టు 28 నుంచి యూఎస్ ఓపెన్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీ విజేతలు టాప్ సీడ్సా బరిలోకి దిగడం 2019 తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈమధ్యే వింబుల్డన్ ట్రోఫీ గెలిచిన అల్కరాజ్ యూఎస్ ఓపెన్ కన్నేశాడు. నిరుడు ఇక్కడే స్పెయిన్ సంచలనం తొలి గ్రాండ్ స్లామ్ అందుకున్నాడు. దాంతో, ఈసారి కూడా ట్రోఫీని ముద్దాడాలనే పట్టుదలతో ఉన్నాడు. అయితే.. అతడికి రెండో సీడ్ నొవాక్ జకోవిచ్‌తో గట్టి పోటీ ఎదురు కానుంది. వారం క్రితం జరిగిన సిన్సినాటి ఓపెన్ ఫైనల్లో జకో, అల్కరాజ్ను చిత్తు చేశాడు. దాంతో, ఈ టోర్నీలో ఎవరు పైచేయి సాధిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు స్వియాటెక్ సూపర్ ఫామ్లో ఉంది. నిరుడు యూఎస్ ఓపెన్ చాంపియన్ అయిన ఆమె మళ్లీ ట్రోఫీ సాధించాలనే పట్టుదలతో ఉంది. ఈ సీజన్లో పోలాండ్ స్టార్ మూడు టైటిళ్లు ఖాతాలో వేసుకుంది. మాంట్రియల్, సిన్సినాటీ ఓపెన్లో అద్భుత ఆట తీరుతో ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపింది.

ఆరు రోజుల్లో దాయాదుల పోరు..

- గెలుపు ఎవరిదో చెప్పిన పాక్ ఓపెనర్

టీ20 వరల్డ్ కప్ తర్వాత భారత్, పాకిస్థాన్ మొదటిసారి ఆసియా కప్‌లో తలపడనున్నాయి. దాంతో, సెప్టెంబర్ 2న జరిగే ఈ మ్యాచ్నే అందరి కళ్లన్నీ నిలిచాయి. అంతేకాదు చిరకాల ప్రత్యర్థుల సమరంలో విజయం ఎవరిది? అనే చర్చలు జోరందుకున్నాయి. తాజాగా ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ పాక్ వికెట్కీపర్, ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ స్పందించాడు. ఈ మ్యాచ్లో ఒత్తిడిని తట్టుకున్న జట్టే విజయం సాధిస్తుందని ఈ విధ్వంసక బ్యాటర్ చెప్పేశాడు. స్టార్ స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడిన రిజ్వాన్ రెండు జట్లకు గెలిచే అవకాశాలు సమానంగా ఉన్నాయని అన్నాడు. 'భారత్ ఒక మంచి జట్టు. మాది కూడా మంచి టీమ్. టీమిండియాతో పాటు మాకు కూడా కొన్ని బలాలు, బలహీనతలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురు చూసే ఈ మ్యాచ్లో ఎంతో ఒత్తడి ఉంటుంది. అయితే.. స్టార్ ఆటగాడికి, మామూలుగా అంతర్జాతీయ మ్యాచ్లు ఆడే వాళ్లకు ఉండే పెద్ద తేడా అనుభవం. అందుకని ఎవరైతే ఒత్తిడికి తలొగ్గరో వాళ్లనే విజయం వరిస్తుంది' అని రిజ్వాన్ వెల్లడించాడు. ఆసియా కప్ ఆగస్టు 30న షురూ కానుంది. అయితే.. సెప్టెంబర్ 2న భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. నిరుడు ఆసియా కప్‌లో ఇరుజట్లు చెరొక విజయం సాధించాయి. ఈసారి ఎలాంటి ఫలితం రానుంది? అనేది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. భారత్, పాక్ జట్లు వన్డే ఫార్మాట్లో ఢీ కొని మూడేళ్లు దాటింది. 2019 వరల్ కప్ చివరిసారి దాయాదులు ఎదురుపడ్డాయి. ఆ మ్యాచ్లో పాక్ 89 పరుగుల తేడాతో ఓడిపోయింది. 2022లో ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇచ్చిన టీ20 వరల్ కప్లో ఇండియా, పాక్ మరోసారి తలపడ్డాయి. ఆ మ్యాచ్లో విరాట్ కోహ్లీ(82 నాటౌట్) విశ్వరూపం ప్రదర్శించడంతో ఇండియా గెలుపొందింది.



వైష్ణవికి క్రేజీ ఆఫర్లు..!

హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ దర్శకత్వం వహించిన చిత్రం బేబి . ఈ చిత్రంలో టైటిల్ రోల్లో మెరిసి సూపర్ క్రేజ్ సంపాదించింది విజయవాడ సుందరి వైష్ణవి చైతన్య . బేబి ప్రాజెక్ట్‌లో తన పాత్రలో జీవించేసి.. మెగాస్టార్ చిరంజీవి లాంటి లెజెండరీ యాక్టరే స్వయంగా తనను సహజనటి జయసుధతో పోల్చే స్థాయికి చేరుకొని.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. బేబి వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపు తిప్పిందనడంలో ఎలాంటి సందేహం లేదు. బేబి సినిమాతో అగ్రదర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించిన ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చి చేరాయన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం వైష్ణవి చైతన్య మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ మూడు సినిమాలు యువ హీరోలతో చేయనుండగా.. ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని టాక్ నడుస్తోంది. బేబి ప్రస్తుతం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. వైష్ణవి చైతన్య మరి నెకట్స్ ఎలాంటి కథలతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది చూడాలంటున్నారు మూవీ లవర్స్.

హారర్ బ్యాక్‌డ్రాప్‌లో కళ్యాణ్‌రామ్ కొత్త సినిమా?

రిజల్ట్ సంగతి పక్కన పెట్టేస్తే.. కళ్యాణ్ రామ్ ఎప్పుడూ వినూత్న కథలకు పెద్దపీట వేస్తుంటాడు. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడేడు సరికొత్త థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు తాపత్రపడుతుంటాడు. ఈ క్రమంలోనే డిఫెరెంట్ సినిమా చేస్తూ తనకంటూ ఓ యూనిక్ను క్రియేట్ చేసుకున్నాడు. ఇక ఎన్నో ఏళ్ల తర్వాత బింబిసారతో మాస్సీవ్ కంబ్యాక్ ఇచ్చిన కళ్యాణ్‌రామ్ అదే ఊపును అమిగోస్‌తో కంటిన్యూ చేయలేకపోయాడు. కమర్షియల్‌గా ఈ సినిమా పెద్దగా ఆడకపోయినా.. కళ్యాణ్ రామ్ స్క్రిప్ట్ సెలక్షన్‌ను, ఆయన నటనకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఈ నటుడు డెవిల్ అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్ ఓ రేంజ్లో ఆకట్టుకుంది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత కళ్యాణ్ రామ్ ఓ హారర్ కన్సెప్ట్ సినిమా చేయబోతున్నాడట. ఇప్పటికే కథా చర్చలు కూడా ముగిసాయట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమాలో హారర్ను మామూలుగా చూపించరని ఇన్సైడ్ టాక్. సినిమా చూస్తున్నంత సేపే వణికిపోతామని, భయం కట్టలు తెంచుకోని వస్తుందని సమాచారం.

మెరిసే తారలదే రూపం..

నీ రూపం అపురూపం..

మనం సినిమా
manamcinema

బిగ్‌బాస్ షోతో సూపర్ క్రేజ్ సంపాదించిన అతికొద్ది మంది భామల్లో టాప్లో ఉంటుంది దివి వైద్య. సిల్వర్ స్క్రీన్ అయినా, సోషల్ మీడియా అయినా కండ్లతో మాయ చేస్తూ.. కనువిందు చేస్తుంటుంది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ నెట్టింట చాలా చురుకుగా ఉంటుందని తెలిసిందే. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫొటోలను షేర్ చేస్తూ.. నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంటుంది. ఈ బ్యూటీ తాజాగా.. మెరిసే తారలదే రూపం.. విరిసే పూవులదే రూపం.. మనసున కొలువై మమతల నెలవై.. వెలసిన దేవిది ఈ రూపం.. నా కన్నులు చూడని రూపం. గుడిలో దేవత ప్రతిరూపం.. నీ రూపం అపురూపం.. అంటూ సిరివెన్నెల రాసిన పాటను మరోసారి గుర్తుకు తెస్తోంది. ట్రెండీ దుస్తుల్లో మెరిసిపోతూ నెట్టింట సెగలు పుట్టించే దివి తాజాగా యూ టర్న్ తీసుకుంది. ఈ సారి పల్లెదనం ఉట్టి పడేలా విలేజ్ గాళ్‌గా మారిపోయింది. బంధాలై పెనవేయు వయసుకు అందాలే దాసోహమనగా.. అస్తమించే సూర్యుడితో రోజులు లెక్కపెట్టుకుంటూ.. నీ రాకకై ఎదురుచూస్తూ.. నే నీకోసం చేస్తున్న నిరీక్షణ.. అంటూ దివి పోస్ట్ చేసిన ఫొటోలు.. దివి నుంచి భువికి తారక దిగొచ్చిందా అన్నట్టుగా కనిపిస్తూ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2019లో మహర్షి సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మెరిసిన దివి.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్‌ఫాదర్లో కీలక పాత్రలో మెరిసింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.